సంపుటం 18 సంచిక 97 రిజిస్టరు నెం. 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

12—4—1960 హైదరాబాద్ మంగళవారం సంపాదకుడు. ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

స్వామి సీతారాం సేవలకు జోహార్లు

హైదరాబాదు, ఏప్రిల్ 11

స్వామి సీతారాం మృతికి ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి అధ్వర్యంలో నేటిసాయంత్రం గాంధీభవనంలో జరిగినసభలో నివాళి సంతాపం వెలిబుచ్చబడింది. శాసనసభ స్పీకర్ శ్రీ కాశేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రసంగిస్తూ ఆయన సన్యాసి అయిన తరువాతకూడ ప్రజలకు సేవచేశారన్నారు. ఒకసంతాప తీర్మానం సభికులంతా మౌనంగా నిలబడి ఆమోదించారు.

దక్షిణాఫ్రికా ప్రధాని కోలుకోవాలని నెహ్రూ

కేప్‌టౌన్, ఏప్రిల్ 11: భారతప్రధాని శ్రీ నెహ్రూ దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ఒకసందేశాన్ని పంపుతూ హత్యాప్రయత్నంలో గాయపడిన ప్రధాని త్వరితగతిని కోలుకోవాలని ఆశించారు. జోహాన్స్‌బర్గులో నేడుపోలీసులు దాడులుజరిపి వందలాది ఆఫ్రికన్‌లను అరెస్టు చేశారు. కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో దక్షిణాఫ్రికా వర్ణవివక్ష సమస్య చర్చకురావడం తప్పదని నేడు లండన్‌లో న్యూజీలాండ్ ప్రధాని వాల్టర్ నాష్ అన్నారు. కాల్పులపై జోహాన్స్‌బర్గులో నేడు విచారణ ప్రారంభమైనది. అత్యవసర పరిస్థితి మరికొన్ని జిల్లాలకు విస్తరింపబడింది.

ఇండియా-చైనా సరిహద్దులు ఎన్నడూ నిర్ధారింపబడలేదట

ఇప్పుడు వివాదాస్పదంగా ఉన్న ప్రాంతాలన్నీ ఎప్పుడూతమవేనట

భారత ప్రభుత్వానికి పంపిన లేఖలో చైనా వితండవాదం

ఉభయప్రధానుల సమావేశం చారిత్రక ప్రాముఖ్యం కలదనీ, ఫలప్రదం కావాలనీ ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ఇండియా-చైనాల మధ్య ఎన్నడూ కూడా సరిహద్దులు నిర్ధారింపబడి ఉండలేదనీ ప్రస్తుతం వివాదగ్రస్తమైన ప్రాంతాలన్నీ ఎల్లప్పుడూ చైనాకు చెందినవేననీ పైగా ఆ ప్రాంతాల్లో చాలాభాగం యిప్పటివరకూ చైనా ప్రత్యక్షాధీనంలోనే ఉంటున్నాయనీ చైనా ప్రభుత్వం భారత ప్రభుత్వానికి పంపిన ఇటీవలి పత్రంలో పునః వాదించింది.

ఫిబ్రవరి 12న ఇండియా పంపిన పత్రానికి యీ తిరుగు పత్రము ఏప్రిల్ 8 తేదీతో ఆంద జేయబడింది. నేడు లోకసభలో డిప్యూటీమంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ యీ పత్రాన్ని ప్రతిపాదించారు.

ఈనెల మూడోవారంలో జరుగనున్న ఇండియా- చైనా ప్రధానుల చర్చలు చారిత్రాత్మక ప్రాధాన్యము కలిగి ఉంటాయని యీ పత్రములో చైనా ప్రభుత్వము పేర్కొన్నది. ఉభయ దేశాల ప్రజల ఆశలను వమ్ము చేయకుండా, ఇండియా- చైనాల మధ్య స్నేహ సౌహార్దాలను కోరుకొనే వారికి నిరాశ కలిగించకుండా ఉభయవర్గాలవారూ కృషి చేయాల్సిందిగా యీ పత్రంలో చైనా ప్రభుత్వం కోరింది.

ఇరు దేశాలమధ్య పొడగాపిన సరిహద్దు సమస్య పరిమితమైనది శాశ్వతమైనది అని చైనా తన పత్రములో వ్యాఖ్యానించింది. ఉభయ దేశాల స్నేహ సౌహార్దాల ఆవశ్యకత దృష్ట్యా యీ సమస్య పెద్దదికాదని చైనా భావించింది. పరస్పరావగాహన దృక్పథముతో సద్భావాటు తత్వముతో వ్యవహరిస్తే అన్నికష్టాల్ని తొలగించుకొని ఒక పరిష్కారానికి రావడము తీమంత బ్రహ్మ ప్రళయము కాదనికూడా యీ పత్రంలో పేర్కొనబడింది.

ఏప్రిల్ 8వ తేదీన వ్రాయబడిన ఈలేఖలో ఉభయ దేశాల ప్రయోజనాలు మరియు ప్రపంచ శాంతి పరిపోషణదృష్ట్యా యీ సరిహద్దు వివాద పరిష్కారానికి ఉద్రిక్తతను సడలింపచేయుటకు భారతప్రభుత్వం తగుచర్యల తీసుకొనదలువడాన్ని చైనా ప్రభుత్వం ఆహ్వానించినది.

సరిహద్దు సంఘటనల నివారణకు స్నేహపూర్వకంగా ఈ వివాదం పరిష్కారం కావడానికి వీలుగా ఉభయ ప్రభుత్వాలు ఒక ఒప్పందానికి రావాలన్న భారత ప్రభుత్వ ఆకాంక్షను చైనా ప్రశంసించినది.

ఈచైనీస్ సమాధానం పైపు చేయబడిన పది పేజీలలో ఉన్నది. చైనా ఈవివాదంలో తన దృక్పథాన్ని ఈవరకే 1959 డిసెంబర్ 26వ తేదీన నాటి లేఖలో వివరించి ఉన్నదని భారత ప్రభుత్వం దానికి ఆక్షేపణల తెల్పినా చైనీస్ ప్రభుత్వం పేర్కొన్న యథార్థాంశాలమార్పులేదని అందువల్ల భారతప్రభుత్వం పంపిన ఫిబ్రవరి 12 వ తేదీనాటి లేఖలోని ప్రతి అంశాన్ని గూర్చి వివరంగా సమాధానం ఇవ్వవలసిన అవసరంలేదని పేర్కొన బడినది.

ఇండియా చైనాల సరిహద్దు ఎల్లలు వేయడం ఎప్పుడూ జరుగలేదని రెండు దేశాల మధ్య సరిహద్దు ఒప్పందం లాంటిదిఎప్పుడూజరుగలేదనిఈలేఖలో చైనా ప్రభుత్వం వాదించినది. చైనా మక్‌మోహన్ రేఖను గుర్తించదని 1954 లో జరిగిన ఇండియా - చైనా సంప్రదింపులు ఏ పక్షం సరిహద్దు సమస్యను చర్చించదలువనందున ఈ వివాదమే లేనట్టు భావించడం సరికాదని గూడా సూచించినది. ఉభయ ప్రభుత్వాలు సరిహద్దు వివాదాన్ని సరిక్రొత్తగా చర్చించి నిర్ణయాన్ని తీసుకొనవలెనని పెకింగ్ కోరుతున్నది. లఢక్‌ను గూర్చి ప్రస్తావిస్తూ భారత ప్రభుత్వం ఈ ప్రాంతం చైనాకు చెందితేదని సరియైన సాక్ష్యాన్ని ఏదీచూపలేక పోయిందని అభిప్రాయ పడినది. 1950నుండేటిబెట్ సికియాంగ్ రాష్ట్రాల మధ్య లఢక్ గుండా సరఫరాలుజరుగుతుండేవని ఈరెంటిమధ్య రోడ్డుగూడా అప్పుడే నిర్మింపబడినదని ఈ లేఖలో సూచింపబడినది. మక్‌మోహన్ రేఖకు దక్షిణంగా కల మోన్యుయుల్, లోయుల్ దిగువ సాయల్ చైనాకు చెందవన్న వాదన సరికాదని 1914లో టిబెట్ స్థానిక ప్రభుత్వం మరియు భారత ప్రభుత్వం మధ్య సరిహద్దును గూర్చి ఎట్టి సంప్రదింపులు ఒప్పందాలు జరిగినా అవి చెల్లనేరవని టిబెట్ ప్రభుత్వానికి సరిహద్దు విషయాలపై సంప్రదింపులు జరిపి ఒప్పందాలు చేసుకొనే అధికారం లేదని ఈ లేఖలో కలదు.

ఇండియా - చైనా ప్రధానులు జరుపబోయే సంప్రదింపులు చారిత్రక ప్రాధాన్యం కలవని సమరసభావాన్ని ప్రదర్శించిన ఈ సంప్రదింపులు ఫలప్రదం కాగలవని ఆశించబడినది.

జెళోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి 22వ వర్ధంతిసభ ఏప్రిల్ 8వ తేదీన ఆంధ్ర సారస్వత పరిషత్తు (హైదరాబాదు) ఆవరణలో జరిగినప్పుడు సభాధ్యక్షులైన శాసనసభ స్పీకర్ శ్రీ కాశేశ్వరరావు ప్రసంగిస్తున్నప్పటి ఫొటో. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, అటవీశాఖామంత్రి శ్రీ వల్లం రాజులనుకూడ యిందు చూడవచ్చు.

కేంద్ర ప్రభుత్వ ఆస్తులపై పన్నులువిధించే అధికారం

మున్సిపాల్టీలకు యిస్తూ రాజ్యాంగాన్ని సవరించాలని మున్సిపల్ అధ్యక్షుల అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 11

ఆంధ్ర మునిసిపల్ అధ్యక్షుల ఛాంబర్ రెండు రోజుల సమావేశము నేడిక్కడ ముగిసింది. రైల్వే భవనాలు, రేవు భవనాలతో సహా కేంద్ర ప్రభుత్వానికిచెందిన ఆస్తులపై పన్ను విధించే అధికారాన్ని మునిసిపల్ కౌన్సిల్‌కు యిస్తూ రాజ్యాంగాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరాలని ఒక తీర్మానంలో ఛాంబర్ విజ్ఞప్తి చేసింది.

మునిసిపల్ అధ్యక్షులు, కమీషనర్‌ల సంబంధం మంత్రి, కార్యదర్శుల సంబంధంవలె ఉండేటట్లు జిల్లా మునిసిపాలిటీల చట్టాన్ని సవరించాలని కోరుతూ మరో తీర్మానం చేయబడింది ప్రస్తుత పరిస్థితిలో ఉభయులకూ విభేదాలు వచ్చి పరిపాలనలో నిర్యుద్ధ కల్గిస్తున్నవని పేర్కొనబడింది.

మూడో గ్రేడ్ మునిసిపాల్టీలకు మంత్రి వచ్చినప్పుడెల్లా ప్రస్తుతంవలె రు. 50 బదులు రు. 100 ను మంజూరి చేయాలని మరో తీర్మానంలో కోరబడింది. మునిసిపల్ ఆవరణలోని ప్రభుత్వ శాఖ భూములన్నిటిని మున్సిపల్ పరిధిలో ఆధీనంలో ఉంచాలని వేరొక తీర్మానంలో కోరారు.

నేడే నగరానికి బ్రిటిష్ గయానా మంత్రి రాక

హైదరాబాద్, ఏప్రిల్ 11

బ్రిటిష్ గయానా సహజ సంపదల మంత్రి శ్రీ పాక్, జిన్ రేపు మధ్యాహ్నము 11-10 కి ఢిల్లీనుండి విమానములో యిక్కడికి వచ్చి మూడు రోజులు రాష్ట్రంలో పర్యటిస్తారు లేక్ ఫ్యూ అతిథిగృహంలో బసచేస్తారు నిర్మల్ పరిశ్రమ, కుటీర పరిశ్రమల ఎంపోరియం, నాగార్జునసాగర్ చూసి ఏప్రిల్ 14న మద్రాసు వెళ్లిపోతారు

కాంగ్రెసుకు ప్రత్యామ్నాయపార్టీ

ప్రజలు కోరుతున్నారని రాజాజీ భావం

హైదరాబాదు, ఏప్రిల్ 11

స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడు శ్రీ సి. రాజగోపాలాచారి, ఆపార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా ఉత్తర దేశపర్యటనను ముగించుకొని నేడుఢిల్లీనుండి యిక్కడికి వచ్చారు. రాజాజీ తిరిగి విమానంలో మద్రాసువెళ్లిపోయారు. రంగా మాత్రం యిక్కడ ఉండిపోయారు.

వారికి లేగంపేటవిమానాశ్రయంలో స్థానిక స్వతంత్రపార్టీ నాయకులు ఘనమైన స్వాగతమిచ్చారు.

తమఉత్తర దేశయాత్రజయప్రదంగా ముగిసిందని రంగాఅన్నారు.

స్వతంత్రపార్టీపై కమ్యూనిస్టుపార్టీ తీర్మానములో ఆశ్చర్యకరమైన విషయమేమీలేదనీ, స్వతంత్రపార్టీ కమ్యూనిస్టుపార్టీని దేశములో ప్రథమ శత్రువుగా పరిగణిస్తున్నదనీ రంగాఅన్నారు

రంగా స్వామి సీతారాం మృతి రాష్ట్రానికి తీరని లోటంటూ ఒక సంతాప ప్రకటన చేశారు.

రాజాజీ వివరణ

మద్రాసు, ఏప్రిల్ 11: ఉత్తర దేశ పర్యటనను ముగించుకొని నేడిక్కడికి తిరిగి వచ్చిన రాజాజీకి విమానాశ్రయములో వయ్యిమంది ఘనస్వాగతమిచ్చారు. గత నెల రోజులలో తన పర్యటనలో అపూర్వమైన స్వాగత సత్కారాలను నిర్వహించినన్నారు.

ప్రజలు రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూకూడ కాంగ్రెసు ప్రభుత్వాలు పోవాలనుకొంటున్నారనీ, వారికి ప్రత్యామ్నాయంగా బలమైన ప్రభుత్వాన్ని నెలకొల్పగల పార్టీ కావాలనీ అన్నారు.

కాశీ వైస్ ఛాన్సలర్ డా॥ ఝా రాజీనామా

రాష్ట్రపతిచే ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

కాశీ హిందూ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ వి. ఎస్. ఝా ఇచ్చిన రాజీనామాను విజిటర్ హోదాలో రాష్ట్రపతి అంగీకరించారు. డా॥ ఝా వారం రోజులలో పదవీ విరమణ చేయనున్నట్లు నేడు లోకసభలో విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీ మాలి ప్రకటించారు యూనివర్సిటీ కార్యనిర్వాహక వర్గం చేత మోపబడిన అరోపణలు నిరాధారములని సొలిసిటర్ జనరల్ తీర్పు చేశారని శ్రీ వి. డి. మిశ్రా వేసిన ప్రశ్నకు సమాధానముగా డా॥ శ్రీ మాలి చెప్పారు.

కొత్త వైస్ ఛాన్సలర్‌గా శ్రీ భగవతి నియామకం

రాష్ట్రపతి విజిటర్ హోదాలో కాశీవిశ్వవిద్యాలయ కొత్త వైస్ ఛాన్సలర్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎస్. పి. భగవతిని నియమించినట్లు విద్యాశాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

రాజకీయాలలో డా॥ జైసూర్య తిరిగి ప్రవేశించాలి

షష్టిపూర్త్యుత్సవంలో మంత్రి శ్రీ పి. వి. జి. రాజు విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 11

డా॥ ఎన్.ఎం. జయసూర్య పాలక పార్టీ విషయమై తన అభిప్రాయాల్ని మార్చుకొనకపోయినా రాజకీయ జీవితంలో తిరిగి ప్రవేశించాలని ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడిక్కడ గాంధీ భవనంలో జరిగిన జయసూర్య షష్టిపూర్తి ఉత్సవసభకు అధ్యక్షత వహిస్తూ విజ్ఞప్తి చేశారు.

60 ఏండ్లు నిండిన జయసూర్య విశిష్ట వాత్మక దృక్పథానికి శ్రీ రాజు అభినందనలు తెలిపారు.

డా॥ జయసూర్య తన సమాధానములో భారత దేశములో ప్రజలు జీవితాన్ని అర్థంచేసుకోవడం ప్రారంభించినప్పుడే రిపైరవడం దురదృష్టమన్నారు

అనంతశయనం అయ్యంగార్, రాధాకృష్ణన్, నందా, సంజీవరెడ్డి, గిరి, బి. సి. రాయ్ ప్రభృతులు సందేశాలు పంపారు.

డా॥ సి. కొండలరావు సన్మాన పత్రం చదివారు. డా॥ చంద్రమౌళి, డా॥ కీ.శే. రుల, డా॥ లింగం ప్రభృతులు జయసూర్య ప్రతిభను ఉగ్గడించారు. సావనీర్ జయసూర్యరుబహూకరించబడింది. డా॥ ఎన్. కృష్ణారావు వందన సమర్పణం గావించారు.

బోనసు కమీషన్

నియమించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్లు లోకసభలో మంత్రి శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ప్రభుత్వం ఒక బోనసు కమీషన్‌ను నియమించాలని సంకల్పించినట్లు కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో ప్రకటించారు. బోనసు చెల్లింపు విషయమై విధానాలను యీ కమీషను రూపొందిస్తుంది.

కార్మిక స్థాయీ సంఘం గత సమావేశంలో యీ సూచన చేసిందని శ్రీ నందా తన శాఖ డిమాండ్లపై జరిగిన చర్చకు జవాబిస్తూ అన్నారు. ఇప్పుడు ఆ కమీషను అధికారాల్ని విస్తృతపరచాలని తాను అనుకొంటున్నానన్నారు, జీవన వ్యయ ప్రమాణం, ధరల స్థాయినిబట్టి వేతన నిర్ణయాన్ని కూడ ఆ కమీషను కావిస్తుందన్నారు.

కార్మిక అపిలేట్ ట్రిబ్యునల్

రెండేండ్ల క్రితం రద్దు చేయబడిన కార్మిక అపిలేట్ ట్రిబ్యునల్‌ను తిరిగి నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని హోం వ్యవహారాల మంత్రి శ్రీ దాతార్ నేడు రాజ్యసభలో అన్నారు.

సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య హెచ్చింపుకు బిల్లు ఆమోదం

ఆ తరువాత రాజ్యసభ సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను 11 నుండి 14కు పెంచడానికి ఉద్దేశించిన బిల్లును ఆమోదించినది.

భూగర్భంలోని బొగ్గు 'గ్యాస్'గా మార్పిడి

మాస్కో, ఏప్రిల్ 11

ఉజ్బెకిస్తాన్‌లోని ఆంగ్రెన్ బొగ్గుగను లో నాలుగు కోట్ల యాభయి లక్షల టన్నుల బొగ్గు ఉన్న ఒక గని తగుల బెట్టబడింది. ఇంత మొత్తం బొగ్గును ఉజ్బెకిస్తాన్ బొగ్గుగని కార్మికులు బయటికి తీయాలంటే, ఎంతటి ఉత్తమమైన యంత్రాలను ఉపయోగించినా కొన్ని సంవత్సరాల కాలం పడుతుంది. అందుకని యిప్పుడు భూగర్భములో గ్యాసిఫికేషన్ స్టేషన్ స్థాపించబడింది బొగ్గుకు బదులు యిప్పుడు గ్యాస్ లభిస్తున్నది. ఇది చవుకగా లభించడమేగాక, సౌకర్యంగాకూడా ఉంటున్నది. పైపులైనుల ద్వారా గ్యాస్ వినియోగదార్లకు సరఫరా చేయబడుతుంది.

ఈ నిష్ణవర్ష ప్రణాళికా కాలంలో సోవియటు దేశంలోని అనేక బొగ్గు గనులలో గ్యాసిఫికేషన్ స్టేషన్లు ప్రారంభింపబడుతాయి.

దేశమంతటా లారీలసమ్మె

రవాణాపన్ను హెచ్చింపుప్రతిపాదనకు నిరసనగా

హైదరాబాదు, ఏప్రిల్ 11

అఖిలభారత మోటార్ యూనియన్ (ఢిల్లీ) ఉత్తర్వుపై ఢిల్లీ, బొంబాయి, బెంగుళూరు మున్నగు దేశంలోని వివిధనగరాలలో వలె హైదరాబాదులోకూడ గూడ్సు ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లు సమ్మెచేశారు

ప్రస్తుతబడ్జెట్‌లో మోటార్ రవాణాపై అదనపుపన్ను విధింపునకు నిరసనగా జరిగిన యీసమ్మెలో హైదరాబాదులోని ప్రయివేటు లారీలన్నీ (సుమారు 2000) పాల్గొన్నవి. ఆతరువాత జరిగిన సమావేశంలో బ్లాక్ డేగా పాటించాలని నిర్ణయించారు.

రాజమండ్రిలోని లారీసర్వీసుకూడ నిలిచిపోయినట్లు సమాచారం అందింది.

విజయవాడలో సుమారు 200 ప్రయివేటు లారీలు సమ్మెలో పాల్గొన్నవి.

నినాదాల ప్లకార్డులతో ఆ తరువాత లారీల ఊరేగింపు జరిగింది. పైర్లు విక్రయశాఖల్ని కంట్రోలు ధరలకు సరఫరా చేయాలని యజమానుల తరఫున ఒక ప్రతినిధివర్గం కోరింది.

హుగ్లీ నదిలో పడవ మునిగి 13 గురి మృతి

కలకత్తా ఏప్రిల్ 11

హుగ్లీ నదిలో గాలి పాటుకు ఒక పడవ మునిగిపోగా 13 గురు మునిగిపోయారు. 11 గురు రక్షించబడినారు. మునిగిపోయినవారిలోఒకని మృతదేహమే దొరికింది. మిగిలిన 12 గురి మృతదేహాలకై గాలిస్తున్నారు.

బీహారులో యురేనియం గనుల త్రవ్వకం

బొంబాయి, ఏప్రిల్ 11

భారత అణుశక్తి కమీషన్ త్వరలో బీహార్ రాష్ట్రంలో ముడియురేనియం త్రవ్వకాన్ని ప్రారంభిస్తుందని అణుశక్తిశాఖ 1959-60 సంవత్సర నివేదికలో పేర్కొనబడింది.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి సూచనలు

రూపొందించేందుకు ఒక నిపుణుల కమిటీని నియమించాలని ప్రభుత్వ సంకల్పం

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డివెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 11

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి విషయమై ప్రతిపాదనల్ని రూపొందించే నిమిత్తం ముగ్గురునిపుణులతో ఒక శాశ్వతకమిటీని నియమించే ప్రశ్నను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నేడు విలేఖరులకు చెప్పారు.

సభ్యులందరికీ వేతనాలుంటాయి. ముడిసరకుల లభ్యతనుగురించి, తయారీ వస్తువులమార్కెటింగ్‌ను గురించి రాష్ట్రంలో నెలకొల్పబడే పరిశ్రమల్ని గురించి యీకమిటీ పరిశీలిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపన గురించి కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, పరిశ్రమలమంత్రి శ్రీమనూభాయిషాలతో చర్చలుజరిపి నిన్ననే ఢిల్లీనుండి తిరిగివచ్చిన శ్రీ సుబ్బారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఏ పరిశ్రమలు కావాలను కొంటున్నదో బ్లూప్రింట్లు తయారు చేసి యివ్వమని కేంద్రం కోరిందన్నారు. అందుకే నిపుణుల కమిటీ ఏర్పాటు చేయబడాలని తాను సంకల్పిస్తున్నానని వచ్చే మంత్రివర్గ సమావేశంలో యీ ప్రతిపాదన చేస్తానని మంత్రి అన్నారు.

బోధన్‌లో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ ఉండదు

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని చాలకాలముగా అనుకొంటున్నా, యిప్పుడది సాధ్యపడదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. అయితే అక్కడ మామూలు కాగితం మిల్లు నెలకొల్పబడుతుందన్నారు. నిపుణులు న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీకి సుముఖులుగా లేనందున భారత ప్రభుత్వం ఆ భావాన్ని విరమించుకొందన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనావకాశాలు

పరిశీలనకు యీ నెలలోనే జర్మనీ నిపుణుల రాక

రాష్ట్రంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనావకాశాల పరిశీలనకు యీ నెలాఖరులోగానే జర్మనీ నిపుణులు కొందరు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటిస్తారని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. ప్రతిపాదిత ఉక్కు ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగములో నెలకొల్పబడుతుందనీ మెజారిటీ షేర్లు పోగా మిగిలినవి ప్రయివేటు పారిశ్రామిక వేత్తల కివ్వబడునని మంత్రి అన్నారు.

లో-గ్రేడ్ కోల్‌ను ఉత్పత్తి చేయాలనే ప్రతిపాదన ఉందన్నారు.

సనత్‌నగర్‌లో మండుల ఫ్యాక్టరీ నిర్మాణం

ఈపనే పని ప్రారంభం

సింథెటిక్ మండుల ఫ్యాక్టరీ సనత్‌నగర్‌లో నిర్మింపబడ నిర్ణయించబడిందని ఢిల్లీ నుండి హైదరాబాదుకు తిరిగి వచ్చిన భారీ పరిశ్రమల మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. రష్యా వారితో డ్రాఫ్టుతో నిర్మింపనున్న దీనికి సుమారు కోట్లు ఖర్చు కాగలవన్నారు. దీని నిర్మాణాన్ని రెండవ పంచవర్ష ప్రణాళికలోనే చేర్చారు కాబట్టి ఈపనే ప్రారంభం కార్యక్రమం మొదలు కాగలదన్నారు

ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీ

ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని అధికం చేయుట కొరకు దాని విస్తరణకుగాను రు.2కోట్లు ఖర్చుపెట్టగలమన్నారు. ప్రస్తుతపు ఫ్యాక్టరీలో ఉత్పత్తి అగుచున్న రకాలకన్న అధిక రకాలను పెద్ద పెట్టున ఉత్పత్తి చేయ

కలకత్తానగరానికి ఇద్దరుమేయర్ల ఎన్నిక!

కార్పొరేషన్ సమావేశంలో కాంగ్రెసు, ప్రతిపక్షాలచే

కలకత్తా, ఏప్రిల్ 11

కలకత్తా కార్పొరేషన్‌కు నేడు కాంగ్రెసుపక్షం ఒక మేయర్‌ను, ప్రతిపక్షం ఒక మేయర్‌ను ఎన్నుకొన్నవి! అదేవిధంగా రెండు డిప్యూటీ మేయర్ ఎన్నుకోబడినారు.

వచ్చే ఏటికి మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నిక నిమిత్తం యీ సాయంత్రం కార్పొరేషన్ సమావేశం జరిగింది. కాంగ్రెసు పార్టీ శ్రీ కె. బానును మేయర్ అభ్యర్థిగానిలిపింది. ప్రతిపక్షం గతసారి కాంగ్రెసు టికెట్టుపై ఎన్నికైన మాజీ మేయర్ శ్రీ బి.కె. బెనర్జీ పేరును ప్రతిపాదించినది. బెనర్జీకి కాంగ్రెసుపార్టీకి అనేక సమస్యలపై అభిప్రాయ భేదాలు వచ్చినవి. శ్రీ బానుకు బెనర్జీవలెనే డిప్యూటీ మేయర్ పదవికి డా॥ ఇస్మాయిల్ ఇబ్రాహీం (కాం) ప్రతిగా అనిల్ మైత్రాను ప్రతిపక్షము ఎన్నుకొన్నది. శ్రీ ఎస్. భట్టాచార్య (ప్ర) మేయర్ ఎన్నిక నిర్వహణకు అధ్యక్షత వహించి అలంకరించారు.

షోలాపూర్‌కు ప్రధానినెహ్రూ రాక

షోలాపూర్, ఏప్రిల్ 11

ప్రధాని నెహ్రూ మహారాష్ట్రలో మూడు రోజుల పర్యటనకై పూనా నుండి యిక్కడికి రానున్నారనే వేలాది ప్రజలు ఘనస్వాగతమిచ్చారు. ఆయన వెంట బొంబాయి ముఖ్యమంత్రిఉన్నారు. వారిలో వైలాగ్‌లో ఆగి ఆయన నీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం జరిపారు.

VIOLA

పరిమళ ద్రవ్యములు

ఫుడ్ కలర్స్

ఫ్రూట్ ఎసెన్సెస్

సిరప్స్

మరియు

సువాసన మిశ్రమములు:

మోడి అండ్ కం.

265, ప్రిన్సెస్ స్ట్రీట్, బాంబే-2

వెర్వోర్డ్‌కు ప్రాణాపాయంలేదట

దక్షిణాఫ్రికా ప్రధాని హత్యా ప్రయత్నంపట్ల పలువురి ఆందోళన

జోహాన్స్‌బర్గ్, ఏప్రిల్ 11

దక్షిణాఫ్రికా ప్రధాని డా॥ హెండ్రిక్ వెర్వోర్డుకు ప్రాణభయమేమీలేదనీ ఆయనకు తిరిగి స్మృతి వచ్చిందనీ దక్షిణాఫ్రికా రేడియో ప్రకటించింది.

ఆయనకు చికిత్స చేస్తున్న ముగ్గురు డాక్టర్లతోను ఆయన మాట్లాడగలుగుతున్నాడట. రివాల్వర్ కాల్పులవల్ల గాయపడిన వెర్వోర్డు మెదడుమాత్రం దెబ్బతినలేదని తెలుస్తున్నది.

వెర్వోర్డుపై హత్యా ప్రయత్నం చేసిన వ్యక్తి పేరు డేవిడ్ ఫ్రాట్ (45) అనీ ఆతడు ట్రాన్స్‌వాల్‌కు చెందిన ధనిక రైతుఅనీ వెంటనే ఆతడుఅరెస్టు చేయబడినాడనీ ప్రకటింపబడింది.

దక్షిణాఫ్రికా ప్రధాని వెర్వోర్డు నిన్న మిల్నర్ పార్కులో ఒక వ్రేదర్శన ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు ఆయనపై హత్యా ప్రయత్నం జరిగిన విషయం పాఠకులకు తెలిసినదే. గుండు దెబ్బలు తగలగానే వెర్వోర్డు కుర్చీలో వెనుకకు వ్రేలాడుతూ పడిపోయాడు, రక్తం స్రవిస్తుండగా 15 నిముషాల సేపుమట అసువుతీక్షకు చేర్చబడ్డాడు. వెంటనే లౌడ్‌స్పీకర్లద్వారా ప్రశాంతికై విజ్ఞప్తులు చేయబడ్డాయి. ఈ హత్యా ప్రయత్నంలో తీవ్రంగా గాయపడ్డాడనుకొన్న ప్రధాని అంగరక్షకుడు ఏమీ గాయపడలేదనితర్వాత ప్రకటింప బడింది.

వ్యాఖ్యానించడానికి నెహ్రూ నిరాకరణ

భోపాల్(లోయ్యానగర్),ఏప్రిల్ 11 లోయ్యా ప్రాజెక్టును చూడడానికి బొంబాయి ముఖ్యమంత్రి చ్యవన్‌తో కాటు యిక్కడికి వచ్చిన భారత ప్రధాని నెహ్రూకు హత్యాప్రయత్నం వార్తను చెప్పగా తానిప్పుడే ఏమీ వ్యాఖ్యానించనని, వివరాలను తెప్పించుకొంటున్నానని విలేఖరులకు చెప్పారు.

ఎలిజబెత్ రాణి, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి లార్డు హోం సందేశాలు పంపుతూ వెర్వోర్డు త్వరలో కోలుకోవాలన్న ఆశాభావం వెల్లడించారు.

దక్షిణాఫ్రికా భూమ్యాదాయ మంత్రి పాల్ సౌర్ ద్వారామాట్లాడుతూన్నారు గా ఆలోచించగల ప్రతివారూ, వెర్వోర్డుపై జరిగినహత్యా ప్రయత్నానికి నిర్ఘాంత పోయిఉంటారన్నాడు. భగవత్కృపవల్ల ఆయనకు ప్రాణాపాయం లేనందుకాయనసంతోషం వెల్లడించాడు. పాల్ సౌర్ దక్షిణాఫ్రికా ఉపప్రధానికూడా.

అమెరికా ప్రభుత్వం ఆ దేశాన్ను సారం కేప్ టౌన్‌లోనిఅమెరికాకార్యాలయాధికారి ఫిలిప్ గ్రోవీ, వెర్వోర్డుపై జరిగిన హత్యా ప్రయత్నంపట్ల తమ ప్రభుత్వ తీవ్ర పశ్చాత్తాపాన్ని వెల్లడించారు. గ్రోవీద్వారా అందజేయబడినసంతాప సందేశం అమెరికా విదేశాంగ మంత్రి క్రిస్టియన్ హెర్టర్ పంపాడు.

వెర్వోర్డుపై హత్యా ప్రయత్నం వార్త వాషింగ్టన్ చేరేసరికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తన గెట్టిస్‌బర్గు ఫారంకు హెలికాప్టర్‌లో వెళ్ళాడు. తరువాత ఆయనకూడా ఒక సంతాప ప్రకటన చేశాడు.

ఐక్యరాజ్యసమితిలోని వివిధ దేశాల ప్రతినిధి వర్గాలన్నీ యీ హత్యాప్రయత్నంపట్ల ఆందోళనను వ్యక్తంచేశాయి. దక్షిణాఫ్రికాలో జాత్యహంకార సమస్య ఉభయ పక్షాలా హింసాకాండకు దారితీస్తున్నట్లు వీరు వ్యాఖ్యానించారు సమితి ప్రధాన కార్యదర్శి దాగ్ హామర్షోల్డు తన విచారాన్ని అందజేశారు.

ఆఫ్రేషియా టిబెట్ సమ్మేళనం

నవచైనా వార్తా సంస్థ ఉక్రోశం

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 11

చైనా ప్రధాని చౌఎన్‌లై చర్చల నిమిత్తం న్యూఢిల్లీకి వెళ్ళనున్న పరిస్థితుల్లో న్యూఢిల్లీలో టిబెట్ సమస్యపై ఆఫ్రేషియా సమ్మేళనాన్ని నిర్వహించడం చర్చల వాతావరణాన్ని కలుషితం చేయడానికే ఉద్దేశించబడినట్లు భావించాలని నవచైనా వార్తాసంస్థ వెల్లడించింది.

అభివృద్ధి నిరోధకులుగా పేరుపొందిన కొందరు భారతీయులు నడుపుతున్న యీ ఆఫ్రేషియా సమ్మేళనం ఇండియా చైనా సరిహద్దు సమస్య సజావుగా పరిష్కారమయ్యే అవకాశాలకు భంగం కలిగించేదిగా ఉన్నట్లు వారి సంస్థ అభిప్రాయపడింది.

శార్వరి సం॥ చైత్ర శు॥ పాడ్యమి
రా 11-35 చిత్త స 8-28
రా వ 8-39 మొ: 10-8 వరకు
(శాలివాహన శకము: 28-1-18-2)
1960 ఏప్రిల్ 12 మంగళవారము

"జనని జనక సహోదర తనూభవుల సఖుల నమ్మరాదని నను నెమ్మనమున బంధుల వారల జనునే నమ్మంగ విడుము చతుర వచనముల్"

-భారతము (గాంధి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఏప్రిల్ 12
మంగళవారము

బోధనాభాష - విచారణ సంఘము

విశ్వవిద్యాలయాలలోబోధనా భాషనుగూర్చిన సమస్యలను విచారించుటకు విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ ఒక సంఘమును నియమించినది ఇందులో కేంద్ర విద్యాశాఖ ప్రతినిధి, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు, విద్యావేత్తలు ఉన్నారు. ఇంగ్లీషు నుండి ప్రాంతీయ భాషలలోనికి బోధనాభాషను మార్చు సమస్యను గూర్చి యీ సంఘము ముఖ్యముగా విచారణ చేయగలదు. విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ అఖిలభారత స్థాయిలో యిటువంటి సంఘమును నియమించుట మిక్కిలి సమంజసముగా నున్నది. నిజానికి యిటువంటి సంఘమును యింతకు పూర్వమే నియమించవలసియుండును. కొంచె మాలస్యముగ నైనప్పటికిని ప్రస్తుతము యీ పని జరుగుట ముదావహము.

కొన్ని విశ్వవిద్యాలయాలు బోధనాభాషను ప్రాంతీయ భాషలోనికి మార్చవలెనను నిర్ణయమును తీసికొనినవి. ఈ విధముగా యే విశ్వవిద్యాలయానికి ఆ విశ్వవిద్యాలయము విడిగా నిర్ణయాలు తీసికొనుట సరియైన పద్ధతి కాజాలదు. బోధనా భాషనుగూర్చిన నిర్ణయమును సకల భారతస్థాయిలో తీసికొనవలసి యుండును. ఇంగ్లీషు నుండి ప్రాంతీయ భాషలలోనికి పరివర్తనము చేయు విధానము, అందుకు అవసరమైన దశలు, యీ పరివర్తనము జరిగిన తరువాత ఇంగ్లీషు భాషకు ఉండవలసిన స్థానము, హిందీభాషకుయీయవలసిన స్థానము మొదలైన సమస్యలను గూర్చి కూడ తగు నిర్ణయాలు చేయవలసియుండును. అన్నిటికన్న ముఖ్యముగా బోధనా ప్రమాణాలను, విద్యా ప్రమాణాలను పతనము కాకుండునట్లుగా కాపాడవలసిన ఆవశ్యకతకలదు. ఈ విషయమై ప్రస్తుతము విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ నియమించిన సంఘము జాగ్రత్తతో పరిశీలించగలదని ఆశించుచున్నాము. ఈ మార్గమున తొందరపాటు శ్రేయస్కరము కాదు. విద్యా ప్రమాణాల అభివృద్ధి యీ నాడు మనకు ముఖ్యాతి ముఖ్యమై యున్నది. ఈ సత్యమును గమనించి అందుకు అనుగుణముగా నిర్ణయాలు తీసికొనవలసి యుండును.

కీ. శే. స్వామీ సీతారామ్

భారతస్వాతంత్ర్యయోధులు ఒకరి తరువాత మరొకరు అస్తమించుచున్నారు; గాంధీ తరానికి చెందిన నాయకమణులు క్రమ క్రమముగా రాలిపోవుచున్నారు. ఈ శ్రేణిలో చేరిన వృద్ధసింహము స్వామి సీతారామ్ బ్రహ్మైక్యము పొందిన వార్త దేశమును శోక సముద్రములో ముంచినది. డాక్టర్ పట్టాభి, గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారల మరణము వలన జనించిన కంటితడి ఆరకముందే సీతారామ ఋషి నిర్యాణము జరిగినది.

రాష్ట్రపతి రాజేంద్ర బాబు తమ సంతాప సందేశములో తెలిపినట్లు స్వామిజీ జీవితమును పూర్తిగా దేశసేవకు అంకితము గావించిన ధన్యజీవి. గాంధీజీ అనుచరులుగా స్వాతంత్ర్యపోరాటములో పాల్గొని, స్వతంత్ర భారతమును కనులార గాంచిన త్యాగమూర్తి స్వామి సీతారామ్. తమ అంత్యదశలో, యే విధమైన పదవులకు ప్రాకులాడక సన్యాసమును స్వీకరించి ఆదర్శ జీవితమును గడపుచు గాంధీజీ ఆశయాలకు అనుగుణమైన వినయాశ్రమమును నిర్వహించుచు పిన్నలకును, పెద్దలకును స్వామీజీ మార్గదర్శకులైనారు. వేదాలను ఆంధ్రీకరించి, గ్రంథరచన గావించి, పత్రికను నడిపి, నిర్మాణ కార్యక్రమమును అమలు గావించి, బహుముఖముగా దేశసేవ గావించిన పవిత్రమూర్తి స్వామీజీ.

ఆయన మరణము పట్ల మా గాఢసంతాపమును తెలుపుకొనుచున్నాము. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించుగాక!

ఆఫ్రికన్ ప్రజల పోరాటం

చైనీయులు భారతీయులు బలపరచాలని అభ్యర్థన

కౌలాలంపూర్, ఏప్రిల్ 11

మలయాను పరిపాలిస్తున్న సమష్టి పక్షానికి చెందిన మలయన్ ఇండియన్ కాంగ్రెస్ దక్షిణాఫ్రికాలో తమ ప్రాథమిక స్వత్వాలకై పోరాడుతున్న ఆఫ్రికన్‌లకు చైనీయులు, భారతీయులు తోడ్పడాలని అభ్యర్థించినది.

భోలాగామ్ ప్రాంతం ఎల్లలు

పిల్లాంగ్, ఏప్రిల్ 11

ఇండియా-పాకిస్తాన్‌ల తూర్పు సరిహద్దు వివాదాలపై జరిగిన మంత్రివర్గ స్థాయి సమాలోచనలో భారతదేశానికి అవ్యగించడానికి అంగీకరించిన భోలాగామ్ ప్రాంతపు ఎల్లల నిర్ణయం అస్సాం, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు అంగీకరించారు.

సుదిమల్లలో గృహదహనాలు

ఇల్లెందు, ఏప్రిల్ 11

ఇల్లెందు పట్టణానికి సుమారు మూడు మైళ్ళ సమీపంలోగల సుదిమల్ల అనే గ్రామంలో వెనుకబడిన తరగతికి చెందిన పేదప్రజల గృహములు సుమారు 65 వరకు యీ నెల 4వతేదీ మధ్యాహ్నం పరశురామప్రతిక అయినవి. కోయ మొదలగు ప్రజలు గృహాలలోనున్న తిండి పదార్థాలు మున్నగునవి ఏమీ బయటికి తీయజాలక పోయినారు. కట్టుబట్టలతో తమ తమ ప్రాణాలు కాపాడుకో గలిగినారు. యీ అగ్ని ప్రమాదములో ఒక ఆవు చనిపోయినది. ఈ ప్రమాదంవలనదాదాపు రూ. 20 వేల వరకు ఆస్తినష్టం జరిగినది.

విజయవాడ గవర్నర్ పేటలోని వర్తక బృందం శ్రీ సీతారాముల కళ్యాణం జరిపారు ఉత్సవం జరిపిన వర్తక ప్రముఖులు శ్రీ కొమ్మిశెట్టి నారాయణమూర్తి దంపతులను చిత్రంలో చూడవచ్చు.

దక్షిణాఫ్రికాను కామన్ వెల్తు నుండి బహిష్కరించాలి

స్వతంత్ర ఆఫ్రికన్ దేశాలుగూడా దౌత్య సంబంధాల తెగత్రెంచుకోవాలని అభ్యర్థన

అక్రా, ఏప్రిల్ 11

దక్షిణాఫ్రికాతో స్వతంత్ర ఆఫ్రికా దేశాలు దౌత్య సంబంధాల తెగత్రెంపులు చేసుకోవాలని కామన్ వెల్తు దేశాలు దక్షిణాఫ్రికాను తమకూటమి నుండి బహిష్కరించాలని ఇక్కడ కోరబడినది.

ఆఫ్రికాలో శాంతిభద్రతల పరిపోషణకై ఇక్కడ మూడు రోజులనుండి జరుగుతున్న సభలో అల్జీరియా సమస్య సహారా ఎడారిలో ఫ్రెంచిఅణుబాంబు ప్రయోగాలు దక్షిణాఫ్రికా పరిభుత్వ జాతి వెలివేత విధానం మున్నగు అంశాలపై తీర్మానాలు చేయబడినవి. ఆఫ్రికా ప్రజలంతా దక్షిణాఫ్రికా సరుకుల నిషేధించాలని స్వతంత్ర ఆఫ్రికన్ రాజ్యాలు దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షల విధించాలనిగూడా కోరబడినది. జాతివెలి విధానానికి గురిఅవుతున్న వారికి ఆర్థికంగాను ఇతర విధానాలా సహాయం చేయాలని కోరబడినది. ఈ సభలందు ఘనా, లైబీరియా, గినియా, నైజీరియా, ఫ్రెంచి టోగోలాండ్, కెన్యా, జింజిబార్, దక్షిణ కామరూన్‌లు తదితర దేశాల ప్రతినిధి వర్గాలు పాల్గొన్నవి.

కర్నూలుకు నీటి సప్లయి, డ్రెయినేజి సౌకర్యాలు

మూడోప్రణాళిక ప్రథమదశలోనే చేర్చాలని పట్టణ కాంగ్రెసు తీర్మానం

కర్నూలు, ఏప్రిల్ 11

"కర్నూలు పట్టణంలో మంచినీటి సదుపాయాలు డ్రెయినేజి తృతీయ పంచవర్ష ప్రణాళికలో ప్రథమ దశలోనే చేర్చాలని" యీనెల 8వ తేదీన పట్టణ కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

ఈ సమావేశానికి అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పట్టణంలో వుండే "సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీసభ్యులను కాంగ్రెసులో చేర్చుకొనవచ్చునని, పట్టణంలో దాదాపు 4 వేలకంటె ఎక్కువమందిని కాంగ్రెసు ప్రాథమిక సభ్యులుగాను, 100 కంటె ఎక్కువగా క్రియాశీలి సభ్యులుగాను చేర్పించాలనియు కాంగ్రెసు సభ్యులు, కార్యకర్తలు తమ కర్తవ్యమును గుర్తించి ప్రచారం చేయాలని సూచించారు.

తర్వాత కర్నూలు పట్టణంలో అభివృద్ధి అవసరాలను సేకరించుటకు ప్రత్యేక సంఘాన్ని ఎన్నుకునేందుకు అధ్యక్షునికి అధికారమిస్తూ. డ్రెయినేజి విషయమును ప్రభుత్వముపద్దకు రాయబారము వెళ్ళేందుకు తీర్మానించారు. శ్రీ వి. గిడ్డయ్యకూడా ప్రసంగించారు. (మా. వి.)

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం

హైద్రాబాద్, ఏప్రిల్ 11

ఏప్రిల్ 16 నుండి 18 వరకు గుంటూరులో జరుగబోయే వెనుకబడిన తరగతుల మహాసభల సందర్భంగా ఇక్కడి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల అసోసియేషన్ కార్యాలయం 13 నుండి 19 వరకు తాత్కాలికంగా గుంటూరులో పనిచేయగలదు.

నాటు సారా వ్యాపారం

హైద్రాబాద్, ఏప్రిల్ 11

పాలపీపాకుర్రింద ఒక అరఅమర్చి దానిలో నాటుసారాను తీసుకొని వెళ్లి అక్రమ వ్యాపారాన్ని నడుపుతున్న అబ్దుల్లా అనే అతన్ని పోలీసులు పట్టుకొన్నారు.

కాళిదాసు కృతులతో 1792 నుండి రష్యా పరిచయం

మాస్కో, ఏప్రిల్ 11

శాకుంతల నాటకంలోని కొన్ని ఘట్టాలను రష్యన్‌లోకి అనువదించి, విఖ్యాత రష్యన్ రచయిత నికొలాయ్ కరమ్‌జిన్, భారతీయమహాకవిప్రముఖ నాటకకర్త అయిన కాళిదాసును రష్యాకు ప్రప్రథమంగా 1792లో పరిచయం చేశాడు. కాళిదాసు హోమర్ అంతటి గొప్పరచయిత. ఆ ఇద్దరికీ ప్రేరణ అయినది ప్రకృతే, ఇద్దరూ ప్రకృతినే చిత్రించారు, అని ఆయన అన్నాడు. ఆయనఅనువాదంసంస్కృత మూలాన్నిబట్టి చెయ్యబడిన అనువాదం కాదు.

ఆ తరువాత "స్వెన్ ఒతెచెస్త్వా" అనే రష్యన్ పత్రిక" శాకుంతలంలోని నాలుగు అంకాలను 1898లో రష్యన్‌లో వెలువరించింది. ఆ తరువాత 80 సంవత్సరాలకు నాటకం మొత్తం రష్యన్‌లోకి అనూదితమై, ప్రకటించబడ్డది. ఎ. పుత్యతా అనే సంస్కృత పండితుడు 1879లో, శాకుంతలాన్ని మూలాన్నిబట్టి రష్యన్‌లోకి అనువదించాడు.

పెద్ద పెద్ద రష్యన్ నగరాలలోని పండితులకు మాత్రమే పరిమితమై ఉండక కాళిదాసు కృతులు సర్వవ్యాప్తమై అశేష ప్రజావరణను చూరగొన్నాయి. 1890లో వొలోగ్దా అనే ఒక చిన్న పట్టణంలో "శాకుంతలం", "రఘువంశం", "మేఘసందేశం" ఈ మూడింటి అనువాదాలువెలువడ్డాయి. ఐ. వొలోవ్‌స్కీ వాటిని రష్యన్‌లోకి అనువదించాడు. ఖార్కోవ్ వాసిఅయిన పి. రిట్టర్ అనే సంస్కృత పండితుడు, పద్యరూపంలో "మేఘ సందేశాన్ని" రష్యన్‌లోకి అనువదించి 1914లోప్రకటించాడు. ఆ కావ్యపు ద్వితీయ ముద్రణ 1920లో వెలువడ్డది. ఆ తరువాత రెండేళ్ళకు కాళిదాసు నాటకాలన్నీ రష్యన్‌లోకి వచ్చాయి. 1928లో శాకుంతలాన్ని ప్రొఫెసర్ రిట్టర్, ఉక్రెయిన్ భాషలోకి అనువదించారు ఆసంవత్సరమే గ్నాన్ ఖొత్కెవిచ్ చేసిన శాకుంతల అనువాదంకూడా ఉక్రెయిన్ భాషలో వెలువడ్డది. ఐ. సెలెబ్రియకోవ్, రఘువంశంలోనుంచికొన్ని అధ్యాయాలను అనువదించి 1940లో ప్రకటించాడు. 1956లో కాళిదాసు 1500వ జయంత్యుత్సవం రష్యా అంతటా జరుపబడింది.

పాశ్చాత్య సాహిత్య చరిత్రకారులలో కాళిదాసును గురించీ, ఆయన పాత్రను గురించీ విభిన్న దృక్పథాలున్నాయి. రాజుల వినోదం కోసం ఆయన ఈ రచనలను చేశారని, ఆయనను ఆస్థాన కవిగా కొందరు లెఖ్ఖిస్తున్నారు ఈ దృష్టిగల వాళ్ళకు కాళిదాసు కృతులలో కనుపించేదల్లా కావ్యశిల్ప విన్నాణమే కాళిదాసును నిరాశావాదిగా జీవితంపట్ల ఆయన ఆసక్తిని కనబరచలేదన్నట్టుగా, అసలిది భారతీయ దృక్పథపు సహజ లక్షణమన్నట్టుగా ఈ ధోరణికి చెందినవాళ్ళు చిత్రిస్తున్నారు. ప్రజా జీవితంలో ఆ మహాకవికి సంబంధమెంత మాత్రమూలేదని వారి వాదన. భారతీయ పండితులు సర్వసాధారణంగా ఈ దృక్పథంతో ఏకీభవించలేరు. పాశ్చాత్య పండితులు, భారతీయ కళా, సాంస్కృతిక సంప్రదాయాలను వాటి స్వభావాన్ని పరమార్థాన్ని చక్కగా అవగాహన చేసుకొనలేక పోయినందువల్ల ఇటువంటి అపార్థాలకు తావుపర్చడ్డది సోవియట్ పండితులుకూడా ఇటువంటి పాశ్చాత్య విమర్శకుల అభిప్రాయాలతో ఏకీభవించలేక పోతున్నారు. పౌరాణిక కథలను తీసుకొన్నంత మాత్రంతో కవి హృదయం, అంతస్సువ్యక్తంకాకుండా ఉండదు. సోవియట్ భారతీయ విద్యాధ్యయన వేత్తలు కాళిదాసు "వీర రసాన్ని" ఏ విధంగా పోషించారో చూపించి వీర పురుషేతిహాసాలను చిత్రించడంలో కాళిదాసు అద్వితీయుడన్న అంశాన్ని ఉద్ఘాటిస్తున్నారు.

విరిసిఐంలో కాళిదాసు అందజేసిన నెయ్యి.

తేయాకు పరిశ్రమకు సహాయం

యంత్రాల సప్లయికి రూ. 2 కోట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

అడ్డె-కొనుగోలు ప్రాతిపదికపై యంత్రాలనూ, సాధన సామగ్రినీ తెప్పించుకొనేందుకు తేయాకు తోటలకూ, ఫ్యాక్టరీలకు సహాయమివ్వడానికిగాను తేయాకుబోర్డు రూపొందించిన ఒక పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించింది. ఈ పథకానికి రూ. 2 కోట్లు ఖర్చుఅవుతుంది.

ఈ వేళ లోకసభలో శ్రీ పి. సి. బారువా అడిగిన ఒకప్రశ్నకు సమాధానంచెబుతూ, కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రి, శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి పై విషయం తెలియజేశారు.

పూర్వ హైద్రాబాద్ మాజీ జాగీర్దార్లు

ఆర్థిక సహాయం ఇవ్వ నిజాం సంకల్పం

హైద్రాబాద్, ఏప్రిల్ 11

పూర్వపు హైద్రాబాద్ సంస్థానంలోని జాగీర్దార్లకు, సంస్థానలీనీకరణ తర్వాత దొరుకు చుండినట్టి నష్ట పరిహారము 1960 ఏప్రిల్ 1వ తేదీనుండి లభింపదు. కాబట్టి నైజాం వారికి కొంత ఆర్థిక సహాయాన్ని కలుగజేయ దలచాడు. చారిత్రక ప్రసిద్ధి చెందిన తన వంశానికి ఈ మాజీ జాగీర్దార్లు అనువంశికంగా చేసిన సేవల దృష్ట్యా, వారియెడ తన కమితమైన సానుభూతి కలదని నైజాం ఒక స్థానిక ఉర్దూ దినపత్రికలో వ్రాశారు. మాజీ జాగీర్దార్లపరిస్థితి తనకు బాగుగా తెలుసు కాబట్టే తాని సమయంలో ఊరక చూస్తూ కూర్చుండలేనన్నారు. వారికిప్పుడు వేరే జీవనాధారం లేదు బట్టి తాను ఏర్పాటు చేసినటువంటి ధర్మనిధినుండి వారికి కొంత ఆర్థిక సహాయాన్ని చేయ సంకల్పించానన్నాడు నిజాం.

చైనాలో నల్లులపై యుద్ధం!

పెకింగ్, ఏప్రిల్ 11

వ్యవసాయ కార్యక్రమపు ప్రకరణలో చైనా పార్లమెంటు ఒక సవరణను చేసినది. అది పంటలకు నష్టం కల్గించే స్పారోపక్షులకు మారుగా నల్లుల చంపాలని, వధింప నిర్ణయించుకొన్న మిగతా మూడు ఎలుకలు ఈగలు, దోమలు.

ఇప్పటివరకు లక్షలాది స్పారోపక్షులు చంపబడినవి.

శ్రీ కె. నరసింహారావు

హైద్రాబాద్, ఏప్రిల్ 11

అఖిల భారత లోకల్ అథారిటీస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె నరసింహారావు బ్రిటిష్ కౌన్సిల్ ఆహ్వానంపై రెండువారాలపాటు బ్రిటన్‌ను పర్యటిస్తారు వీరు అక్కడి స్థానిక సంస్థల నిర్వహణను పరిశీలించగలరు. శ్రీ నరసింహారావు ఈ నెలాఖరులో యునైటెడ్ కింగ్‌డమ్‌కు బయలుదేరుతున్నారు.

80 శాతం అవసరాలు తీర్చగల యంత్రాలు

తృతీయ ప్రణాళికాంతానికి ఉత్పత్తి కాగలవని శ్రీ మనూభాయ్ షా

వాల్చంద్‌నగర్, ఏప్రిల్ 11

దేశావసరాల్లో 80 శాతంవరకు రు. 250-రు. 300 కోట్ల విలువచేసే పారిశ్రామిక యంత్రాలు తృతీయ ప్రణాళికాంతం నాటికి (1965-66) మన దేశంలో ఏటా ఉత్పత్తి కాగలవని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా ప్రకటించారు.

ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశంలో పారిశ్రామిక ప్రగతికి మార్గాలు వేయబడ్డాయనీ భారీయెత్తున పారిశ్రామికయంత్రాల్ని ఉత్పత్తి చేయవలసిన అవసరం యీనాడున్నందున తృతీయ ప్రణాళిక ద్వారా మన దేశం కొత్త యుగములో అడుగుపెడుతున్నదనీ నిన్న సాయింత్రం ఇక్కడ వాల్చంద్ ఇండస్ట్రీస్ పంచదార యంత్రాల విస్తరణ వర్క్సుకు ప్రారంభోత్సవం కావిస్తూ శ్రీ ఎం. ఎం. షా అన్నారు. 1952లో 10 కోట్ల విలువగల పారిశ్రామిక యంత్రాలు ఉత్పత్తి అయితే ఈనాడు 120 కోట్లు విలువగలవి ఉత్పత్తి అవుతున్నట్లు శ్రీ షా ప్రకటించారు. పరిశ్రమల యజమానుల ఉత్సాహము, సాంకేతికజ్ఞుల నైపుణ్యం ఇందుకు కారణమని ఆయన అన్నారు. పరిపంచంలో మరెక్కడ ఉత్పత్తి అయిన యంత్రాలతోగాని దీటురాగల యంత్రాల్ని ఇండియా తయారు చేయగలదని వీరు నిరూపించుతున్నారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. భోపాల్‌లోని భారీ విద్యుత్పరికరాల ప్రాజెక్టులోను, బెంగుళూరులోని హిందూస్థాన్ మెషీన్‌టూల్స్ ఫ్యాక్టరీలోను జరిగిన కృషిని ఆయన అభినందించారు.

భారతదేశానికి ఆకర్షింపబడుతున్న విదేశీ పెట్టుబడులమ గురించి కూడా ప్రస్తావించి ఆయన సంతృప్తి వెల్లడించారు. ఇండియాపట్ల శ్రద్ధ చూపని విదేశాలు లేవు. అందుకే స్వాతంత్ర్యాత్పూర్వంకన్న యీనాడు మూడు రెట్లమంది విదేశీయులు దేశంలో ఉన్నారని శ్రీ షా అన్నారు.

పంచదార పరిశ్రమను ప్రస్తావించి శ్రీ మనూభాయ్ షా తృతీయ ప్రణాళికలో 21 పంచదార ఫ్యాక్టరీలు ఏటా పూర్తవుతాయనీ కాగా మొత్తం మూడు ప్రణాళికలకు ఐదేళ్ళలో 105 పంచదార ఫ్యాక్టరీలు పూర్తికాగలవని తెలిపారు. మూడో ప్రణాళికాంతానికి 30 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి సాగింపబడుతుందనీ వివరించారు.

బొంబాయిలోని జకోస్లోవేకియా కాన్సుల్ జనరల్ సుచనెక్ కూడా సమావేశంలో ప్రసంగించాడు.

శ్రీ గులాబ్‌చంద్ హీరాచంద్ స్వాగతోపన్యాసం మిచ్చారు. బొంబాయి పరిశ్రమల మంత్రి శ్రీ ఎం.కె. వాన్‌ఖాడే ప్రసంగించారు.

భారతదేశపు ఇంధన తైలాల అవసరాలు

మూడవ ప్రణాళికనాటికి 50 శాతం పైగా పూర్తిచేసుకో గలమని శ్రీ మాలవీయ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 11

మూడవ ప్రణాళిక మధ్యకాలం వరకు అస్సాం మరియు కాంబేలోని నూనె బావులనుండి మన దేశపు ఇంధన తైలాల అవసరం 50 శాతంపైగా తీరగలదని కేంద్రగనులు నూనె శాఖల మంత్రి కె డి. మాలవీయ ఎ.ఐ.ఆర్. న్యూస్‌రీల్ విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

గుజరాత్ రాష్ట్రానికి రాజధాని నిర్మింపబడే స్థలంలో నూనె లేక గ్యాస్ బయల్పడే అవకాశాలేమి లేవని శ్రీ మాలవీయ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఈ రాజధాని సబర్‌మతి సమీపంలో నిర్మింపబడ బోతున్నది. కాంబే మరియు లూనజ్ పరిసరాల్లో మరికొన్ని నూనె బావులు బయల్పడే అవకాశం లేకపోలేదన్నారు. మన దేశంలో కనీసం ఏటా 3 నుండి 4 మిలియన్ టన్నుల నూనె లభ్యమయితే కాని మన అవసరాలు తీరవని అభిప్రాయపడినారు.

లోకసభ, శాసనసభా స్థానాలకు ఉపఎన్నికలు

నామినేషన్ల వివరాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 11

విశాఖపట్నం నియోజకవర్గం నుండి లోకసభకు జరుగవలసిఉన్న ఉపఎన్నికకై విజయనగరం మహారాజకుమార్ శ్రీ విజయ (కాం). శ్రీ పి. మాధవవర్మ, శ్రీ ఆర్. వెంకటరామారావు, శ్రీ పి. నరసింహారావు (స్వతంత్రులు) నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికార వర్గాలద్వారా తెలిసింది.

నామినేషన్లకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉండినది. రేపు నామినేషన్ల పరిశీలనజరుగుతుంది. ఏప్రిల్ 16వరకు ఉపసంహరణలకు గడువుఉంది. పోటీ ఉంటే మే 9న ఎన్నికలుజరుగుతాయి

శృంగవరపుకోట ఉప ఎన్నిక

శ్రీ గుజ్జల రామానాయుడు (కాం) మృతి కారణంగా రాష్ట్ర శాసనసభకు శృంగవరపుకోట నియోజక వర్గంలో జరుగవలసిన ఉప ఎన్నికకు శ్రీ గుజ్జల ధర్మానాయుడు (కాం) శ్రీ గుజ్జల కృష్ణానాయుడు (స్వ) నామినేషన్లు దాఖలు చేశారు రేపు పరిశీలన జరుగుతుంది. ఏప్రిల్ 16 వరకు ఉపసంహరణలకు గడువుకలదు. పోటీఉంటే ఎన్నికలు మే 9న జరుగుతాయి.

తెలుగు అక్షరాలసంఖ్య 22 కు తగ్గింపవచ్చు

గుంటూరులో సరళ లిపిని గూర్చి ప్రసంగం

గుంటూరు, ఏప్రిల్ 11

స్థానిక విజ్ఞాన వివర్ధినీ పరిషత్తు యాజమాన్యమున శ్రీ మోహన రంగనాయక స్వామివారి ఆలయంలో ఇటీవల శ్రీమాన్ ఎక్కిరాల కృష్ణమాచార్య అధ్యక్షతన శ్రీ చిట్టా దామోదరశాస్త్రి "వరళలిపి" గూర్చి ఉపన్యసించారు అధ్యక్షులు లిపి సంస్కరణావశ్యకతమ గూర్చి వివరించి శ్రీ శాస్త్రిగారి కృషిని ప్రశంసించారు. శ్రీ శాస్త్రి తెలుగు వర్ణమాలలోగల ధ్వనుల సంఖ్య తగ్గకుండ అక్షరముల సంఖ్యను 22కు తగ్గించవచ్చునని నిరూపించారు.

హిందీ ప్రచార సభ భూషణ పరీక్ష ఫలితాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 11

హిందీ ప్రచారసభ (హైద్రాబాద్) వారు గత ఫిబ్రవరిలో నిర్వహించిన "హిందీ భూషణ" పరీక్షయందు ప్రథమ తరగతిలో మెరిట్ వారిగా మహమ్మద్ అక్బర్ సయ్యద్ (సికింద్రాబాద్) ప్రథమ స్థాయిలోను, వామన్ రావు అహంకారీ (హైద్రాబాద్) ద్వితీయ స్థాయిలోను, ఝిటుకూరి శకుంతల (మిర్యాలగూడా) తృతీయ స్థాయిలోను ఉత్తీర్ణులయ్యారు.

ఈ నెల 14న హైద్రాబాదుకు రాజాజీ రాక

హైద్రాబాదు, ఏప్రిల్ 11

స్వతంత్ర పార్టీ స్థాపకుడు శ్రీ సి. రాజగోపాలాచారి, అధ్యక్షుడు ఆచార్య రంగా ఏప్రిల్ 14వ ఢిల్లీ నుండి విమానంలో హైద్రాబాదుకు వస్తున్నారు. శ్రీ రాజగోపాలాచారి కొద్ది

రావోయి చిన్నోడ...
రావోయి సిగ్గెల

రూ 10 లు పి బ్యాంకులో అదా చేదామా అని భయమెందుకు? విస్మయమెందుకు సీకు. నమ్ము ఐ.ఒ.బి. లో నీవే గౌరవమైన ఖాతాదారువవు. స్నేహభావంతో సహకార సేవ చేయుటయే మా ధర్మము. నీ మొత్తమెంత కొంచెమైనా సరే మాకది చిన్నదికాదు.

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీస్, మద్రాసు

యమ్. సిటి. ముత్తయ్య — చైర్‌మెన్
సి. ఏ. దొరైకన్ను — జనరల్ మేనేజర్

రు. 1500/- ఉచితము

అమృత్‌సర్ లో తు॥ బంగారము రు. 2-50.

యీ బంగారము సూదంటురాయిపై గీచి చూచిన అసలైన బంగారు గీట్లు చూపించును. దీనితో అన్ని విధములైన నగలు తయారు చేయవచ్చును. ఎంతో అనుభవముగల నగల వ్యాపారులు సయితము మామూలు బంగారమునకు దీనికి భేదము కనిపెట్టలేరు. యీ బంగారము ప్రఖ్యాతికి వచ్చుటకు గాను ప్రస్తుతము దీని వెల తులమునకు రు. 2-50 నిర్ణయించబడినది. పోస్టేజి అదనము. 3 తులములకు రు. 7/-, 6 తులములకు రు. 13/-, 15 తులములకు రు. 30/- గలదు. యీ బంగారము మంచిదని అనేకమంది ఉత్తరములు వ్రాసినారు. కాదని రుజువు పరచేయెడల రు. 1,500 బహుమతి యివ్వబడును. పూర్తి తృప్తినిచ్చును. లేని యెడల పైకము వాపసు. నేడే వ్రాయండి.

PRADHAN KARYALAYA P. B, 75 (D-11) AMRITSAR

ఇంపైన 7 వ వారం
రౌతూ పిక్చర్స్ వారి
నిత్యకళ్యాణం పచ్చతోరణం
తా॥ కృష్ణకుమారి, చలం, గుమ్మడి, కె. వి. ఎస్. శర్మ, రమణారెడ్డి.
రహత్ మహల్ - ముషీరాబాదు.
ఆటలు: 6-00, 9-30 గం॥
మరియు
మార్కండేయ - వరంగల్.
(Nima) — ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
దేశదేశాల ప్రజలు కొనియాడుచున్న మహాకావ్య సృష్టికర్త మధుర చరిత్ర.



తారలు: నాగేశ్వరరావు, శ్రీరంజని, రాజసులోచన, ఎస్. వి. రంగారావు, రేలంగి, లింగమూర్తి, కుచలకుమారి.

దీపక్ హైద్రాబాదు. ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥
ప్యారడైజ్ సికింద్రాబాదు. ఆటలు: 5-45, 9-30 గం॥
మరియు రామా - వరంగల్.
(Nima) నవయుగ రిలీజ్.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 13 బుధవారం

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 వేణు (కీ)రామకళ్యాణ: వయొలిన్, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం. వా, 8-15 హిం.వా, 8-30 హిందూస్థానీ సంగీతపాఠం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండిరిలే), 1-00 మహిళాసమాజం, 1-10 అలమేలూ వెంకటేశన్. 1-50 తె.వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ. వా, 2-20 హైదరాబాద్ బి వలె. 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్, 7-30 రేడియో వార్తావాహిని, 7-40 విరామసంగీతము 7-45 ఖేల్‌కే మైదాన్ మే సమీక్ష (ఉర్దూ). 8-00 దొర నాటిక రచన: పి. సాంబశివరావు, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-50 ఎఆర్. ఎస్. బాలముకుంద్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే. 10-00 ఉర్దూ సాహిత్యములో వచన రచనా రీతులు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

48.08 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.36 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 అలమేలూ వెంకటేశన్, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఆరియక్కుడి రామానుజ అయ్యంగార్ (తిరుచ్చినుండి రిలే), 9-00 ఆం.వా, 9-15 జాతీయ ప్రసంగ కార్యక్రమం, 9-30 గద్య భారతి గడచిన శతవర్షాలలో తెలుగు వచనాభివృద్ధి చిత్రించు రూపకము, 10-00 రామనాటకంకూచిపూడియక్షగానం, ఆహూతులైన ప్రేక్షకుల సమక్షమున 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

నేటి రాత్రి

రాజేశ్వర్ - సికింద్రాబాదు.
ఆటలు: 6-00 9-30 గం॥
లక్ష్మి - మిర్యాలగూడ.
ఉదయశ్రీ విడుదల.
(Nima)

మాస్కో-రియాజన్ బాలల రైల్వేలైనుపైగల క్రటోనో స్టేషన్‌లో పనిచేస్తున్న 9వ ఫారం విద్యార్థి బాలుడు.

విషసర్పాల గురించి పరిశోధన

మాస్కో, ఏప్రిల్ 11

ప్రకృతి పరిస్థితులలోనూ పంజరాలలోనూ విషసర్పాల జీవితాన్ని పరిశీలించడానికి, ఔషధాలుగా వాటి విషానికిగల ఉపయోగాన్ని పరిశోధించడానికి ఉజ్బెక్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు ఒక ప్రత్యేకమైన లేబొరేటరీని నెలకొల్పింది. తాష్కెంట్ జంతు ప్రదర్శనశాల, ఆవరణలో సోవియట్ దేశపు మొట్టమొదటి సర్ప ప్రదర్శనశాల నిర్మించబడుతూంది. అందులో 2000 విష సర్పాలుంటాయి. అప్పుడే 500 పాములు యిక్కడికి తీసుకురాబడినవి.

చిన్మయ జ్ఞానయజ్ఞము

హైదరాబాద్, ఏప్రిల్ 11

మే 17వ తేదీనుండి జూన్ 7వ తేదీ వరకు ఆంధ్రయువతీ మండలిలో జ్ఞానయజ్ఞము జరుపుటకు పూజ్యశ్రీ చిన్మయానందస్వామివారు అంగీకరించారని చిన్మయజ్ఞానయజ్ఞ సంఘంవారు తెలుపుతున్నారు. శ్రీ స్వామివారు ఈ సారి "మండుక్యోపనిషత్తు" పైన రోజు సాయంత్రం 7 గంటలు మొదలు 8-30 వరకు ఉపన్యసించెదరు.

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్- హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఏప్రిల్ 11
(వల్లా ఒక్కంటికి 120 పౌండ్లు)

దొడ్డు బియ్యం	58-0-0	60-0-0
సెంబర్	58-8-0	63-0-0
సాంబ పా॥	72-0-0	82-0-0
కొత్త సాంబర్లు	67-0-0	75-0-0
నూకలు	38-0-0	47-0-0
వరంగల్ సాం. పా॥	88-0-0	89-0-0
కందులుపెద్దవి కొ॥	52-0-0	54-8-0
కందులుచిన్నవి కొ॥	45-0-0	48 8-0
మినుములు	51-0-0	53-8-0
పెసలు	41-0-0	41-8-0
తెల్లం	55-0-0	64-0-0
పెసళ్ళు కొ॥	48-0-0	52-0-0
తెల్లజొన్నలు	45-0-0	47-0-0
పచ్చజొన్నలు	39-0-0	48-0-0
మిరపకాయలు	200-0-0	260-0-0
పసుపు	97-0-0	99-0-0
ఉల్లిగడ్డ కొ॥	11-0-0	12-0-0
చింతపండు కొ॥	85-0-0	97-0-0
నల్లవులువలు	86-8-0	87-4-0
తెల్లనువ్వులు	95-0-0	110-0-0
నజ్జలు	41-0-0	43-0-0
పెద్ద కందిపప్పు	75-0-0	78-0-0
చిన్న కందిపప్పు	63-0-0	65-0-0
సెనగపప్పు		
పెసరపప్పు	69-0-0	70-0-0
మినుప పప్పు	70-0-0	71-0-0
ఆముదాలు	70-8-0	70-12-0
లంకపిండి	45-8-0	43-0-0
ఇలాతికాయ చి॥	72-0-0	74-0-0
యెర్రనువ్వులు	91-0-0	102-0-0
యెర్రబొబ్బర్లు	50-0-0	52-0-0

(12 పౌండ్లకు)

అల్లం	10-8-0	10-8-0
యెల్లిగడ్డ	4-0-0	7-0-0
పల్లుకూనె	19-13-0	
అలుగడ్డ	4-0-0	4-4-0

ఈ ప్రకారం ఈ రోజు అయినధరలు వ్రాయించినాము గిట్టిన సరకులు పంపవచ్చును. తెప్పించుకో వచ్చును.

వేసవి సంక్షిప్త ప్రీ యూనివర్సిటీ ఆంగ్ల భాషా శిక్షణ

హైద్రాబాద్, ఏప్రిల్ 11

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషువారు ప్రీ యూనివర్సిటీ ఆంగ్ల భాషా బోధన కార్యక్రమము ఏప్రిల్ అయిదవ తేదీ నుండి ప్రారంభమైనది. ఇది జూన్ అయిదవ తేదీవరకు జరుపబడుతుంది. దేశమంతటినుండి వచ్చినటువంటి అరువది ప్రీ యూనివర్సిటీ ఆంగ్ల అధ్యాపకులకు ప్రీ యూనివర్సిటీ ఆంగ్ల బోధనా పద్ధతులపై శిక్షణ ఏప్రియల్ యిరువది తేదీవరకు యివ్వబడును. ఉస్మానియా విశ్వవిద్యాలయానుబంధ కళాశాలల ఉపాధ్యాయులనుండి ఎన్నుకొనబడిన ఆరుగురు శిక్షకులు రెండువందల నలుబది మెట్రిక్యులేషను పరీక్ష యిచ్చిన విద్యార్థులకు యిరువది ఏప్రియల్ నుండి జూన్ అయిదు వరకు శిక్షణ గరపుదురు. దేశ నలుమూలలనుండి వచ్చిన అరువది మంది శిక్షితులు ఈ శిక్షణా కార్యక్రమమును ఏప్రియల్ యిరువదినుండి ఏప్రియల్ యిరువది ఏడు వరకు గమనింతురు.

ఈ శిక్షణా స్వభావము క్లుప్తముగా యిట్లు ఉండును-

ప్రీ యూనివర్సిటీ పాఠ్య గ్రంథములలోని ఆంగ్లభాషా వాఙ్మయములోని పదజాలము, వాటి స్థానములపై సుమారు వందమంది ఉపాధ్యాయులు, ఇన్‌స్టిట్యూటువారు కలసి కట్టుగా పరిశోధన చేయుట జరిగినది. దీనివలన ప్రీ యూనివర్సిటీ విద్యార్థులకు సాంఘిక, భౌతిక శాస్త్రముల పాఠ్య గ్రంథములు అర్థముచేసికొనుట సులభ సాధ్యమగును. ఈపని పూనుగడకు కారణము ప్రీ యూనివర్సిటీ విద్యార్థులు తమ పాఠ్యగ్రంథములను సరిగా అర్థము చేసుకొనలేక పోవుటయే. దీనిపై ఎనిమిది నెలలు వివిధ ప్రీ యూనివర్సిటీ పాఠ్య గ్రంథములనుండి పదసేకరణము వాటి వాటి నిర్ణీత స్వాభావిక అర్థముల ఆరలయందు అమర్చి పాఠములు తయారుచేయుటయు జరిగినది. మెట్రిక్యులేషను యందు ఉత్తీర్ణులయిన విద్యార్థులు ప్రీ యూనివర్సిటీ ప్రవేశించేముందు ఈ పాఠములను రెండు మాసములు బోధచేసినచో ప్రీ యూనివర్సిటీ తరగతియందు పాఠ్య గ్రంథములను సులభముగా అర్థము చేసుకొనగలరు.

ఇందు నిమిత్తమైన హైదరాబాదు సికింద్రాబాదు జంట నగరములలో గల యిరువది ఉన్నత పాఠశాలలనుండి రెండు వందల నలుబది మెట్రిక్యులేషన్ పరీక్ష యిచ్చిన విద్యార్థులను ఎన్నుకొని పై చెప్పినవిధముగా యిరువది ఏప్రియల్ నుండి జూన్ అయిదు వరకు శిక్షణా కార్యక్రమము ఇన్‌స్టిట్యూటు జరుపనగలదు. విద్యార్థులకు ఈ శిక్షణ ఉచితముగా గరుపబడును ఈ శిక్షణా కార్యక్రమ తరగతులు స్త్రీల కళాశాల (రెసిడెన్సి) ఆవరణలో ఏర్పాటు చేయుటకు ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులు స్త్రీల కళాశాల ప్రిన్సిపాలు దయతో అంగీకరించిరి. ఈ తరగతులు ఉదయము ఎనిమిది గంటలనుండి మధ్యాహ్నము పన్నెండు గంటల వరకు, ప్రతి సోమవారము నుండి శుక్రవారము వరకు ప్రతివారము జరుగును.

ఈ బోధనకు ఎన్నుకొనబడిన శిక్షకులు, శ్రీయుత జె. జి. బ్రూటన్, వి. కె. గోకాక్, తదితర యిన్‌స్టిట్యూటు ఉపాధ్యాయుల పర్యవేక్షణ క్రింద బోధన జరుపుదురు. బోధనా పాఠములు శ్రీయుత జె.జి. బ్రూటన్, డా॥ వి. హార్టి, ఎ. డబ్ల్యు. జోన్ యాజమాన్యమున వారిచే చాలా పాఠములు వ్రాయబడినవి.

ఈ శిక్షణ నేటి ప్రీ యూనివర్సిటీ ఆంగ్లభాషలో కనపడు లోటును పూడ్చుటయే గాక దేశమందలి విశ్వవిద్యాలయములు ఈ శిక్షణా పద్ధతిని ఉపయోగ పరచుకొనగలరని నమ్మిక.

ఈ ఎన్నుకొనబడిన రెండు వందల నలుబది మెట్రిక్యులేషన్ విద్యార్థులకు ఆంగ్లభాషలోని ముఖ్య పదజాలము నేర్చుకొనుటకు మహాదవకాశము. ఈ విద్యార్థులకు అన్ని విధములుగా ఈ శిక్షణ తరగతులకు నిత్యము సరియైన కాలక్రమానుసారముగా హాజరు అగుటకు వారి సంరక్షకులు వసతులు కల్పించి ప్రోత్సహింప వలసిందిగా కోరబడుతున్నది.

లేఖావళి

లోకల్ బస్సులకై, వానివేళల్లో మార్పునకై అభ్యర్థన

అయ్యా!

ప్రభుత్వం వారు 133/77 రూటు పైన సిద్దిపేట నుండి మెదక్ డిపో బస్సు సర్వీసు దానిని ముస్తాబాదవరకు "లోకల్"గా వేసినారు. ఆ బస్సు సిద్దిపేట నుండి 18-30 ప్రాంతంలో వెళ్ళి ముస్తాబాదకు 19.30, 19-45కు చేరుచున్నది రాత్రికి ముస్తాబాదలో నిలిచి ఉదయం 6-00 లకు వెళ్ళి సిద్దిపేటకు పోవుచున్నది ఉదయం 6-00 లకు వెళ్ళే ఈవేళా నిర్ణయమైతే నా బాగున్నది ఒకవ్యక్తి ఉదయం 6-00 లకే బయలుదేరిపోయి సిద్దిపేటచేరి ప్రొద్దుకనే ఎక్కడికైనా సుఖముగా ప్రయాణము చేయవచ్చు. ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యక్తులు ఈ ప్రాంతము నుండి జిల్లా ముఖ్యస్థానమగు కరీంనగరం ఆఫీసుల వేళకుపోయి పనులు పూర్తి చేసుకోగలుగుదురు. అయితే ఒక చిక్కువచ్చినదే మన ఆఫీసు వేళ పూర్తికాకముందే (అనగా గంట, అర గంటలో పూర్తికాకున్నా, తన పనులు పూర్తికాకున్నా) తిరిగి రావల్సియైనా వచ్చును లేదా ఒకరోజు ఎక్కువ ఉండవలసియైనా వచ్చును. కరీంనగరం నుండి 16-00 గం॥లకు బయలుదేరు "డిలక్సు" సర్వీసుకు బయలుదేరి వస్తేనే 18-30 కి వెళ్ళే "లోకల్"ను అందుకోగలడు. లేనిచో ఆ రాత్రికి సిద్దిపేటలోనే ఉండిపోవలసివచ్చును. ఇదివరలో హైదరాబాదు డిపోనుండి ముస్తాబాదకు వచ్చే బస్సుకు సంబంధముండెను కాని ఈ "లోకల్" కారణంగా ఆ సౌకర్యము కూడా పోయినది. ముఖ్యముగా సిద్దిపేట నుండి బయలుదేరు "లోకల్" 20-30 ప్రాంతంలో వెళ్ళినచో చాలా బాగుండగలదు. అనగా కరీంనగరం నుండి 18-00 గం॥ లకు బయలుదేరు "లోకల్"కు సంబంధ ముంచవలెను. దానివల్ల ఆఫీసులకుపోయిన వ్యక్తులు, తమ పనులు నిర్వర్తించుకొని, ప్రజలు తమ తమ పనులు పూర్తిచేసుకొని రాత్రికి స్వస్థానమునకు చేరుకొనగలరు. ఈ ప్రాంతము 10-12 గ్రామములకు కూడలి. మానేరు ప్రాజెక్టు పరియాలో కేంద్ర స్థానము. కనుక ఈ మార్పు ఎంతైనా అవసరము. అట్లే కామారెడ్డి నుండి బయలుదేరి మానేరు క్యాంపులో నిలిచియుండే లోకల్ బస్సును ముస్తాబాద వరకు వేసిన చాలా బాగుండగలదు.

77వ రూటుపైన కరీంనగరం డిపో నుండి వెంకటాపురంవరకు వచ్చి పోవు లోకల్ బస్సులను అదే వేళలలో వెంకటాపురమునకు 5-6 మైళ్లదూరమునగల "గొల్లపెల్లి" స్టేజీవరకు పంపించిన బాగుండగలదు. ఈ గొల్లపెల్లి ఆ ప్రాంతపు (పూర్వపు మఖ్తా) దగ్గర దగ్గర 10-12 గ్రామాలకు కూడలి దగ్గరి ఎల్లారెడ్డిపేటలో ఒక మిడిల్ స్కూల్ నడచుచున్నది. వి.డి.ఓ. హెడ్ క్వార్టర్సు కానున్నది ఎలక్ట్రిక్ సెంటర్ కానున్నది. ఆ రూటులో "గొల్లపెల్లి" స్టేజ్‌పైన వచ్చి పోవు జనసమర్దమే యెక్కువ. కావున (1) 77 (కరీంనగరం-కామారెడ్డి) రూటుపైన కరీంనగరం నుండి వెంకటాపురంవరకు వచ్చు "లోకల్" బస్సులను గొల్లపెల్లివరకు పంపించవలెననీ, (2) సిద్దిపేట నుండి వచ్చు మెదక్ డిపో బస్సును 18-30కి విడుచుటకు బదులు 20-30కి వదలవలెననీ దానికి కరీంనగరం నుండి వచ్చు "లోకల్" సంబంధ ముంచవలెననీ, (3) కామారెడ్డి నుండి వెళ్ళి మానేర్ క్యాంపులో నిలచు "లోకల్"ను ముస్తాబాదవరకు పంపించవలెననీ సూచించుచున్నాను. ఇట్లు

చక్రహరి శ్రీహరిరాజు
ముస్తాబాద.

విజయవాడ హోటళ్ళలో ధరల తగ్గింపు

విజయవాడ, ఏప్రిల్ 11

గత 3 నెలలనుంచి 15 నయాపైసలు చొప్పున అమ్మబడుచున్న అరకప్పు కాఫీ ధరను నేడు చాలా హోటళ్ళలో 13 నయాపైసలు చేశారు అలాగే కారపు దినుసుల ధరలు కూడా తగ్గినవి. (స్వ.వి)

కిర్లోస్కర్ 1888 లో స్థాపింపబడినది.
ఎలెక్ట్రిక్ పంపింగ్ సెట్



వారద దేశంలో రైతుల తమ పొలాలకు నీరు వరదలా చేయడానికి, కిర్లోస్కర్ పంపింగ్ సెట్లనే కోరుకుంటారు. ఎందుకంటే అవి వరద స్థాయి దర గరిగిన శక్తివంతమైనవిగా వుండి, వాటిపై నమ్మకంతో ఆధారపడి వుండవచ్చు. మీ అవసరాలకు సరిపోయేవిధంగా సరియైన సైజు పంపుసెట్టును ఎన్నుకొని ఎక్కువ పంటను పండించండి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి, (పూర్వ సతారా జిల్లా)

ఆంధ్రప్రదేశ్ రాజధానిలో సేల్స్ డిపో ఆఫీసు:
మెసర్స్ కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
4,5 దుర్గాభవన్, 111, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

సెంట్రల్ రైల్వే

ఈదిగువ నుదాహరించి పనులను అంగీకరించినదగువారు 8 మూడు నెలలలోపు పూర్తిచేయుటకుగాను నిర్దిష్టకాలములో 7-5-1960 మధ్యాహ్నం 13-0 గం॥ వరకు అందునట్లు టెండర్లు కోరబడుచున్నవి:-

	అంచనా ఖరీదు రు.	డిపాజిట్ పైకం రు.
(1) సికింద్రాబాద్- ఆపరేటింగ్ & ఎలక్ట్రికల్ డిపార్టుమెంటుల ఎస్ & టి కొఱకు 82 యూనిట్ల టైప్ 1 మల్టీ- స్టోరైడ్ క్వార్టర్ల నిర్మాణము.	90,000/-	2,900-/
(2) సికింద్రాబాద్- ఆర్. పి. ఎఫ్. డిపార్టుమెంట్ యొక్క 4 వ తరగతి స్టాఫ్ కొఱకు 82 యూనిట్ల టైప్ 1 మల్టీ- స్టోరైడ్ క్వార్టర్ల నిర్మాణము.	90,000/-	2,800/-
(3) సికింద్రాబాద్- ఎలక్ట్రికల్ ఎస్ & టి ఆపరేటింగ్ & మెడికల్ డిపార్టుమెంటుల 3 వ తరగతి స్టాఫ్ కొఱకు 24 యూనిట్ల టైప్ II మల్టీ స్టోరైడ్ క్వార్టర్ల నిర్మాణం.	1,22,000/-	3,100/-

ఇతరవివరములు మరియు టెండరుఫారములు ప్రతిది రు. 2/ చెల్లించిన, డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ బ్రాంచి) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ
అప్పరు గోదావరి డివిజను
కలపవేలం నోటీసు

రాజమహేంద్రవరము కలపడిపోలో నిల్వయుంచబడిన సుమారు 20,000 ఘ. అ. టేకుమారు జాతి కలప, లాట్లవారిగా ది. 19-4-60 న ఉదయం 11 గంటలకు అవసరమైనచో మరుసటిదినములలోను అప్పరు గోదావరి జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచే గాని, వారి అనుమతిపొందిన మరి యొకరిచే గాని బహిరంగముగా వేలం వేయబడును.

(2) పాడదలచినవారు ప్రతిలాటుకు రు. 500/- చొ॥ న పాటకు పూర్వమే ధరావత్తు కట్టవలెను. హెచ్చు పాటదారుడు పాటఅనంతరము అదేరోజు సాయంత్రములోగా, పాటమొత్తంలో 10 వ వంతు సొమ్ము చెల్లించవలెను. ఇతర షరతులకు జిల్లాఫారెస్టు ఆఫీసులోగాని, సర్కారు డిపోరేంజి ఆఫీసులో గాని తెలిసికొనవచ్చును.

సం॥ ఎ. కె. మాధూర్
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
అప్పరు గోదావరి.

నేటి రాత్రి నేటి రాత్రి
సింధూ ఫిలిమ్స్ వారి
కవికాళిదాస్ (హిందీ)
తా॥ భారత్‌భూషణ్, నిరూపరాయ్, అనితాగుహ, చటర్జీ, సప్రూ.
కమల్ హైద్రాబాదు. మినర్వా సికింద్రాబాదు
ఆటలు: 6-30, 9-30 గం॥
(Nima) శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

26 వ సంయుక్త వారము
శ్రీ పొద్దడక్షన్స్ వారి
శాంతినివాసం (తెలుగు)
తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య.
రీగల్ ప్రేమ్ సుందర్ పూర్ణా
హైద్రాబాదు. నల్గొండ. ఖమ్మం. విశాఖపట్నం
ఆటలు: 6-00 మరియు 9-30 (Nima)

6 వ సంయుక్త వారం!
దినేష్ ఫిలిమ్స్
సామ్రాట్
పృథ్వీరాజ్ చౌహాన్
(రాణీ సంయుక్త గాథ) (హిందీ)
రాయల్ హైద్రాబాదు ఆటలు: 8-30, 6-30, 9-30 గం॥
చిత్రా సికింద్రాబాద్. ఆటలు; 6-30, 9-30 గం॥
[Tinpxi] —శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

15-4-60 (శుక్ర) మ॥ 12-30 నుండి
జమ్‌ఖుద్ మహల్‌లో ప్రారంభము

ఉత్తమ పురుషులుగారు ఉత్తమ స్త్రీలుగాను తయారు చేయుచున్న మోహన్ సైగల్ సమర్పించుచున్న అసమాన కథావస్తువు. ప్రధాన మంత్రిని ఆకర్షించిన అద్భుత గాథ.

— డీలక్స్ ఫిలిమ్స్

"అప్నా హాథ్ జగన్నాథ్"

శా॥ కిషోర్‌కుమార్, నయీద్‌ఖాన్, నజీర్‌హుసేన్, సవితాచటర్జీ, రషీద్ ఖాన్ అండ్ లీలాచిట్నీస్.

ఒకే పర్యాయం:

జమ్‌ఖుద్‌మహల్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాదు.

శుక్ర, శని, ఆదివారములు: 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

నవయుగ విడుదల.

(Trupix)

6 వ దిగ్విజయ సంయుక్త వారము

పుష్పా పిక్చర్సు వారి: * పహిలీరాత్ *

శా॥ సాహరాబ్ మోడి, నిమ్మీ, నందా, లలితాపవార్, రెహమాన్,

ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 6-30, 9-30 గం॥

(Trupix) —జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

15-4-60 (శుక్రవారము) మ॥ 2-30 గం॥ గొప్ప ప్రారంభము

విజయా పిక్చర్స్ వారి

మహాత్తర పౌరాణిక చిత్రము:

మహాలక్ష్మి మహిమ

(తెలుగు) (మత్స్యావతార్)

రాయల్- హైదరాబాదు, చిత్రా- సికింద్రాబాదు.

(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

15-4-60 (శుక్ర) మ॥ 12-30
"ప్యాలెస్‌లో ప్రారంభం

స్టార్‌ల్యాండ్ ప్రొడక్షన్స్ * డాకా *

శా॥ ఆశోక్‌కుమార్, నిరూప్‌రాయ్, ప్రాణ్, స్మృతివిశ్వాస్, బద్రిప్రసాద్.

దర్శకత్వం: నానాభాయ్‌భట్. సంగీతం: చిత్రగుప్త.

ఒకే పర్యాయం:

ప్యాలెస్ హైద్రాబాదు. ??? సికింద్రాబాదు.

శుక్ర, శని, ఆదివారములు, 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
శుక్ర, శని, ఆదివారములు, 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

(Trupix) —మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

అమెరికన్ వ్యవసాయ శాఖకు చెందిన కోళ్ళ స్పెషలిస్టు హార్లిస్ లాయిడ్ ప్రేషర్, కొత్తరకంకోళ్ళ పెంపకం గురించి భారతీయ కర్షకులతో చర్చలు జరుపుతున్న దృశ్యం.

జ్ఞాన- సంప్రదాయాల మధ్య గలఅడ్డుగోడల తొలగింపు

ఆంధ్ర ప్రాచ్య కళాశాల వార్షికోత్సవంలో మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అభ్యర్థన

హైద్రాబాద్, ఏప్రిల్ 11

ఆంధ్రప్రాచ్య కళాశాల ద్వితీయ వార్షికోత్సవము నల్లకుంటలోని శ్రీ స్వామి వివేకానంద విద్యాసమితివారి ఉన్నతపాఠశాలఆవరణములో రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ పి.వి.జి.రాజు అధ్యక్షతన యీనెల 8 వ తేదీన జరిగింది.

ఆచార్య శ్రీఖండవల్లి లక్ష్మీరంజనము మంత్రికి స్వాగతమిచ్చారు. శ్రీమాన్ ఎన్. సి. ఎస్. వెంకటాచార్యులు స్వాగతపద్యములు చదివారు.

మంత్రి పి.వి.జి.రాజు తమ అధ్యక్షప్రసంగంలో ఆంగ్లేయుల చిరపరిపాలన దుష్ఫలితముగా భారతీయులకు ఆత్మవిశ్వాసము తొలగుట, తమ సంస్కృతి యెడల ఔదాసీన్యమే కాక వైముఖ్యము కూడ కలుగుటతటస్థించినదనీ పాశ్చాత్య తత్వ శాస్త్రమును చదివినవారికి క్రమముగా మనయోగశాస్త్రముపై అభిరుచికలిగినదనీ పరిశీలనదృష్టితో రెండింటినిపోల్చి అధ్యయనము చేయగా ప్రాచీన తత్వవిజ్ఞానము తోగాని పాశ్చాత్య తత్వ శాస్త్రము సంపూర్ణం కాదను నిశ్చయము కలిగినదనీ చెల్లడించారు పాశ్చాత్య భావప్రవాహము నుండి భారతీయ సంస్కృతి వైపునకు నన్ను మరల్చితెచ్చిన గౌరవము నా గురువర్యులు, పూజ్యులు,పశ్చిమగోదావరి జిల్లావాసులైన శ్రీస్వామిధ్యానానంద సరస్వతికి చెందవలెనంటూ ఆయననేనిచ్చుడు మన ప్రాచీన గ్రంథములను భారత భాగవతాది పురాణములను చదువుకొనుచున్నాననీ నా పిల్లలు ఇద్దరును ఉపాధ్యాయుని వలన ఋగ్వేదాధ్యయనమును చేయుచున్నారనీ పేర్కొన్నారు.

వేదజ్ఞానము మనలో అందరికిని లభించే మార్గము చూడవలెననీ స్త్రీలకు కూడా ఆవిజ్ఞానములభించవలెననీ విజ్ఞానముతో జీవితము సమన్వయము పొందవలెననిశ్రీపి.వి.జి.రాజుకోరారు. బుద్ధివైభవము, జ్ఞానముపయోగ తెగవారికే వంశానుగతమైన సంపద యనుటగాని ఏ కొంతమందినో అది అంటిపెట్టుకొని యుండుననుట గాని జ్ఞానంగీకరింపనని మంత్రి శ్రీపి.వి.జి.రాజు పేర్కొంటూ మనప్రాచీన విజ్ఞానము దానిని ఇముడుకోగల ప్రతివానికి అందుబాటులో నుండునట్లు చేయవలెనన్నారు. గంగానదిఅదిపుట్టిన గంగోత్రికడ ఒక చిన్నవాగువంటిది. క్రమంగాఉపనదులనుపెక్కింటినికలుపుకొనుచు ముందుకుసాగిసాగి అదియొక మహానదియగుచున్నది.పిమ్మట కలిసిన వన్నియు గంగానదినామమునే పొందినవి. గంగానదికూడా ఇవి వేరుఅనలేదు అట్లే ప్రాచీన భారతసంస్కృతి శతాబ్దులుగా ఉత్సాహముతో దానిని ప్రోదిసేయుచు వచ్చిన కొన్ని వర్ణములవారికే పరిమితమై తొలుత ఉన్న అప్పటికిని పిమ్మటదానిలో ఎన్ని యోయితర సంప్రదాయములు కొత్తగా వచ్చిచేరినవి అట్లు ప్రాక్తనములైనవి నూతనములైనవి. వాని సమ్మేళనమే నేటి భారతీయ సంస్కృతి జ్ఞానము-సంప్రదాయముల నడుమనున్న అడ్డుగోడలనెట్లు తొలగించుటాయను సమస్యయే మనము ఆలోచింపవలసిన దని ఆయనఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆంధ్రప్రాచ్య కళాశాలకుఉదారముగాఆర్థిక సాహాయ్యముచేసి ఆదుకోగలదని ఆయన తన విశ్వాసమును వెల్లడించారు.

కళాశాలాధ్యక్షులు శ్రీచెలమచెర్ల రంగాచార్యులు ద్వితీయ వార్షికనివేదికను సమర్పించారు. అందులో వారు కళాశాలను గుర్తించినందులకు ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులకు కృతజ్ఞత తెలిపారు. విద్యార్థులీ సంవత్సరము ఎంట్రెన్సు, డిప్ ఓ ఎల్; బి. ఓ ఎల్. అను మూడు పరీక్షలకును పంపబడుచున్నారు ఎట్టిఫలాపేక్షయు లేకుండగనే కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేయుచున్న విద్వాంసులకును,భూరివిరాళమిచ్చినశ్రీమాన్ ఎస్. సి.ఎస్. వెంకటాచార్యులకు (అజంతా ప్రింటర్సు-సికింద్రాబాదు) తక్కిన వదాన్యులకును ఆయన కృతజ్ఞతతెలిపారు. కళాశాల విద్యార్థిని ఉభయభాషాప్రవీణ శ్రీమతిరావి గౌరీనాగేశ్వరీదేవి ప్రశంసాపద్యములు చదివారు.

శ్రీదేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి ఉపన్యసిస్తూ మన ప్రాచీన సంస్కృతిని కాపాడుకోవలెనంటే సంస్కృతము తుణ్ణముగా చదువుకోవలెనన్నారు. తెలుగు బాగుగా చదువుకోవలసియున్నది అయితే ప్రాచ్య విద్యల మీద పండితులమీద ఆదరము చూపవలసిన బాధ్యత సంఘముమీద ఉన్నదనేది సత్యమఅని ఆయన ప్రస్తావించారు. వైదేశికసంస్కృతికినిభారతీయ సంస్కృతికినిగల తారతమ్యమును విశదీకరించుచు విశ్వకవిరవీంద్రునిసూక్తులనుదాహరించిరి. "గ్రీక్ సంస్కృతి ప్రాకారపరివృతమైన నగరసంస్కృతి. భారతీయమో, గోడలులేని ఆశ్రమ సంస్కృతి. ఇది విశాల సంస్కృతి ఈభారతీయ మహోద్దేశమును నేటి మనము సాధింపవలెను. ఇట్టి ప్రాచ్య కళాశాలలు తత్సాధన కైతయు ఉపకరింపగలవు అని శ్రీకృష్ణశాస్త్రి అన్నారు

శ్రీకల్లూరి సుబ్బారావు (ఎం.ఎల్.ఏ.) మాట్లాడుతూ ఆంధ్ర ప్రాచ్యకళాశాలవంటి విద్యాసంస్థల యవసరము నేడెంతో కలదని వక్కాణించారు. స్వాతంత్ర్యము వచ్చినపిమ్మట దేశభాషలకును అన్నింటికిని మూలమైన సంస్కృతమునకును ప్రాధాన్యము హెచ్చినది. కావున ప్రత్యేకముఈభాషలను లోధించుటకు మూడు విశ్వవిద్యాలయాల ప్రాంగణాలలోను ప్రాచ్య కళాశాలలు నెలకొల్పబడవలసిన యవసరమెంతయో కలదన్నారు. భారతాది గ్రంథపఠనమునందభిరుచి గలుగజేయుటకు ప్రత్యేక శిక్షణ పొందిన పండితులను ప్రచారకులుగాగ్రామములకు పంపుట అవసరమని కూడ శ్రీసుబ్బారావు సూచించారు. ఈసంస్థను రిజిస్టరుచేయించి ధనసహాయమును కోరినచో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచేతను, కేంద్రప్రభుత్వముచేతను అట్టి సాయంచేయించుటకు యత్నింపసిద్ధముగా ఉన్నామని చెప్పుచు తమకు ఈఆంధ్ర ప్రాచ్యకళాశాలయందు గల ఆదరమునకు సూచకముగా శ్రీసుబ్బారావు ఏబది రూప్యములను విరాళ మొసగారు

ఆంధ్రప్రదేశపు ఎగువ సభధ్యక్షులు పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావుపంతులు మాట్లాడుచు జానపదకళాశాలకు ఉజ్జ్వలమైన భవిష్యత్తుగలదని విశ్వసిస్తున్నామన్నారు.

తృతీయప్రణాళికలో 1650 కోట్ల మేరకు అదనపు పన్నులు

జాతీయాదాయం 28 శాతం పెరుగుదల: అభివృద్ధిమండలి సిఫార్సుల వివరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

1960 మార్చిలో జాతీయ అభివృద్ధి మండలి 14వ సమావేశంలో చేసిన సిఫార్సులు నిర్ణయాలపై ప్లానింగు మంత్రి లోకసభలో ఒక ప్రకటన రాశులుచేశారు.

జాతీయ అభివృద్ధి మండలి తృతీయ ప్రణాళికపై ప్లానింగ్ కమిషనుతయారు చేసిన ముసాయిదా నివేదికను ప్రణాళికకు కావలసిన ఆర్థిక వనరుల అంచనాలను పరిశీలించింది. ధరల విధానం, పరిశ్రమల రంగంలో రు. 7000 కోట్ల పెట్టుబడితో సహా మొత్తం రు. 9,950 కోట్లు పెట్టుబడితోకూడిన ప్రణాళికా నిర్వహణలో అనుసరించవలసిన పద్ధతులు, ప్రాధాన్యక్రమం మొదలయిన విషయాలనుగూడా జాతీయాభివృద్ధి మండలి పరిశీలించింది.

తృతీయ ప్రణాళిక క్రింద జాతీయ ఆదాయాన్ని ఏడాదికి కనీసం మాటికి 5 వంతుల చొప్పున పెంచాలనీ తరువాతి ప్రణాళికలలోకూడా జాతీయ ఆదాయం యీరేటున పెరగడానికి అవకాశం ఉండేటట్టు తృతీయప్రణాళికా కాలంలో పెట్టుబడులు పెట్టాలనీ అభివృద్ధి మండలి కోరింది.

ఆహారధాన్యాల విషయంలో స్వయంపోషకత్వాన్ని సాధించాలి. పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాలను నరఫరా చేయడానికి, ఎగుమతులు సాగించడానికి వీలుగా వ్యవసాయోత్పత్తిని పెంచాలని కూడా సిఫార్సు చేయబడింది.

ఉక్కు, ఇంధనం, విద్యుత్తు, యంత్ర నిర్మాణ పరిశ్రమలవంటి ప్రాతిపదిక పరిశ్రమలను నెలకొల్పి సుమారు 10 ఏండ్లలో దేశ పారిశ్రామికీకరణకు కావలసిన యంత్రాలు వగయిరా స్వదేశంలోనే ఉత్పత్తిఅయేట్టుచూడాలనీ ఉద్యోగావకాశాలు బాగా అభివృద్ధి అయేటట్టు చూడాలనీ ఆదాయంలోను, సంపదలోను తారతమ్యాలను తగ్గించి, ఆర్థికశక్తి సమంగా పంపిణీ అయ్యేట్టు చూడాలనీకూడా ఈ సమావేశంలో అంగీకరించబడింది

పెట్టుబడిరేటు జాతీయాదాయంలో 10 లేక 11 శాతంనుంచి 14 5 శాతానికి పెరుగుతుందనీ పొదుపురేటు జాతీయాదాయంలో 8 శాతం నుంచి 12 శాతానికి పెరుగుతుందనీ, ప్రణాళికలో ఊహించబడింది తొలి అంచనాల ప్రకారం, తృతీయ ప్రణాళికా కాలంలో జాతీయాదాయం 27 లేక 28 శాతం పెరుగుతుంది.

తృతీయ ప్రణాళిక వంటి భారీఎత్తు అభివృద్ధి ప్రణాళిక జయప్రదంగా అమలుజరగాలంటే యీ క్రింది మరతులు ప్రధానంగా నెరవేరవలసి ఉంటుందని మండలినొక్కి చెప్పింది.

వ్యవసాయోత్పత్తి త్వరితంగా పెరగాలి. దేశం అంగబలాన్ని మరింత సద్వినియోగ పరుచుకోవాలి.ప్రభుత్వ సంస్థలను పొదుపుగా సమర్థతతో నిర్వహిస్తూ, వీలయినంత అధిక లాభాలు వచ్చేటట్టు చూడాలి. సమగ్రమయిన ధరల విధానాన్ని నిర్ణయించి దానిని కట్టుదిట్టంగా అమలు జరపాలి. పరిపాలన సమర్థవంతంగా ఉన్నత ప్రమాణాలనువి అనుసరించి సాగేట్టు చూడాలి. పబ్లిక్, ప్రయివేటు రంగాలలోని ప్రణాళికల క్రింద వీలయినంత యెక్కువమందికి ఉద్యోగాలు కల్పించాలి. ఉక్కు మొదలయిన సామగ్రిలను పొదుపుగా వాడుతూ, భవన నిర్మాణ కార్యక్రమాలు వీలయినంత తక్కువఖర్చుతో సాగేట్టు చూడాలి.

ధరలు నిలకడగా ఉండేట్టు చూడాలనీ, ఆ ప్రాతిపదికపైనే తృతీయ ప్రణాళికను రూపొందించడానికి వీలు అవుతుందనీ ముఖ్యమంత్రులు ఏప్రిల్ 17న ప్రత్యేక సమావేశంజరిపి,సమగ్రమయి, ధరలవిధానాన్ని అమలుజరపడానికి తీసుకోదగుచర్యలను పరిశీలించాలనీ మండలి నిర్ణయించింది.

ముఖ్యంగా ఆహారధాన్యాలు వ్యవసాయోత్పత్తుల ధరలలో వచ్చేహెచ్చుతగ్గులవల్ల ప్రణాళికాలక్ష్యసాధన దుష్కరం అవుతుందనీ, ప్రణాళికకు లక్ష్యంకాగల పనరులు తగ్గిపోతాయనీ జాతీయ అభివృద్ధిమండలిసూచించింది.

ప్రభుత్వ రంగంలో రు.7000కోట్లు పెట్టుబడిపెట్టాలంటే. అదనపు పన్నుల ద్వారా రు. 1,650 కోట్లు వసూలు చేయవలసి ఉంటుందనీఅందులో కేంద్ర ప్రభుత్వం రు. 1150 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వాలు 500 కోట్లు సేకరించాలనీ మండలి భావించింది. ప్లానింగు కమిషన్ ప్రతిపాదనలు ఆధారంగా ప్లానింగుకమిషను, రాష్ట్రాలు పన్నుల విషయమయి సవివరంగా చర్చలు జరపాలని మండలి ప్రతిపాదించింది.

తృతీయ ప్రణాళికలోవ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యం యివ్వాలని మండలి నిర్ణయించింది. ఉక్కు,యంత్ర నిర్మాణపరిశ్రమ, ఇంధనం, విద్యుత్తు వంటి ప్రాతిపదిక పరిశ్రమలఅభివృద్ధికి కూడా చాలాప్రాధాన్యం ఇవ్వవలసి ఉంటుంది. ప్రభుత్వరంగంలోను, ప్రైవేటురంగంలోను ఉన్న అన్ని భారీ పరిశ్రమలలో విస్తృతంగా శిక్షణ సౌకర్యాలు కల్పించాలని సూచించబడింది.

తృతీయప్రణాళికలో ప్రభుత్వ రంగంలో ప్లానింగ్ కమిషను సూచించిన కేటాయింపులను మండలిపరిశీలించింది. విద్యుత్తు, రోడ్లు, గ్రామలఘుపరిశ్రమలు, పునరుద్ధరణ, సాంకేతికవిద్యకు కేటాయింపులను పెంచాలని ముఖ్యమంత్రులు చేసినసూచనలను మండలి గమనించింది.

ఖనిజాలు ఎక్కువగాలేని ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధిపరచడానికిగల అవకాశాలను పూర్తిగా అన్వేషించాలని మండలి అభిప్రాయపడింది. భారీప్రాజెక్టులు అవసరమే అయినప్పటికీ, వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలు, చిన్న హైడ్రోఎలక్ట్రిక్ కర్మాగారాలు, వంటి వాటిని అభివృద్ధిపరచడం విషయంలో ఇంకా ఎక్కువగా శ్రద్ధవహించాలని మండలి నొక్కి చెప్పింది.

ప్రణాళికవల్ల గ్రామీణప్రాంతాలకు చిన్నపట్టణాలకు ఎక్కువగా లాభం కలిగేట్టు చూడాలని కూడా మండలి అభిప్రాయపడింది.

గ్రామపరిశ్రమలకు, చిన్నతరహా పరిశ్రమలకు సబ్సిడీలు ఇస్తూఉండడం కంటే అవి స్వయంపోషకంఅయ్యేట్టు చూడడం అవసరమని మండలి సూచించింది. ఖాదీసంగతి ప్రత్యేకవిషయమే అయినప్పటికీ, దానివిషయంలోకూడా సబ్సిడీలను క్రమంగా తగ్గించేపద్ధతినే అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించాలి.

కాలానందర్భాలలోగనులకార్మికులకు రాయల్టీలను అనేకసంవత్సరాల క్రితం నిర్ణయించడం జరిగిందనీ,ఇటీవలి మార్పులదృష్ట్యా వాటిని సవరించడం అవసరం అనీ, కొందరుచేసిన సూచన దృష్ట్యా,కేంద్రప్రభుత్వం ఆయారాష్ట్ర ప్రభుత్వాలతోఇలసి యీవిషయాన్ని సమగ్రంగా పరిశీలించాలని మండలి ప్రతిపాదించింది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 11

ప్రారంభము	32 . 65
ముగింపు	32 . 66

మునిమాణిక్యం,నాయని షష్టిపూర్త్యుత్సవాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 11

ఏప్రిల్ 14వతేదీ సాయంత్రం 6 గంటలకు తిలక్‌రోడ్‌లోని ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో శ్రీ మునిమాణిక్యం నరసింహారావు, నాయని సుబ్బారావు గారల షష్టిపూర్త్యుత్సవములు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన జరుగును ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ దువ్వూరి నరసరాజు స్వాగతోపన్యాసమిస్తారు. శ్రీ తాపీ ధర్మారావు, త్రివురదేవి గోపీచంద్ గార్లు ప్రసంగిస్తారు.

రాకపోకలు

విద్యా, రవాణా శాఖల మంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు ఏప్రియల్ 14 వ తేదీ మధ్యాహ్నం 2-35 గంటలకు బయలుదేరి విమానములో ఢిల్లీ వెడతారు. 18 వ తేదీ మధ్యాహ్నం 2-10 గంటలకు హైద్రాబాదు వచ్చి, మరల ఆ రోజు రాత్రి 7-40 గంటలకు బయలుదేరి తూర్పు గోదావరిజిల్లా పర్యటించటానికి వెడతారు. ఏప్రిల్ 21 వ తేదీ ఉ॥ 5-35 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

చౌక ఆహారప్యాకెట్లు

ప్రయాణికుల సౌకర్యార్థము సెంట్రల్ రైల్వేలోని రిగువ స్టేషనుల యందు చౌకధరలకు శాకాహార మరియు మాంసాహారపు ప్యాకెట్లు అమ్మబడును.

అమ్ము, ఔరంగాబాద్, బల్హార్షా, భూసావల్; ధోండ్, డోర్నకల్, హట్టీ, ఇటార్సీ, జాల్నా, జబల్‌పూర్, కట్ని, కాజీపేట్, కుర్దువాడి, మన్మాడ్, నాసిక్‌రోడ్, నాగపూర్, పూర్లా, చాందా, సికింద్రాబాద్, పాశాద్, షోలాపూర్, వాడి, వార్ధా, ఝాన్సి, మధురజంక్షన్, ఇగత్‌పురి మరియు పూనా.

శాకాహారములో కలిగియున్న ప్యాకెట్లు సాంబర్ బాత్ లేక పెరుగుబాత్ లేక రైస్ & బజ్జీ లేక పూరి & బజ్జి మరియు మాంసాహారములో మటన్ బిర్యాని ఆహార ప్యాకెట్లు లేక మటన్ & చపాతీస్ శాకాహారపు ప్యాకెట్లు ప్రతిది 25 నయాపైసలకు మరియు మాంసాహారపు ప్యాకెట్లు ప్రతిది 37 న. పై. దొరుకును. వివిధ ప్రాంతములలో ప్రఖ్యాతిగల రకములు పదార్థములు ఆయా ప్రాంతములలో అమ్మకమునకు గలవు.

సెంట్రల్ రైల్వే.

ఎవరికైన, యే వయస్సులోనైన, యే వేళలోనైన, ఆదర్శమైన, ఆహారపానీయము

ALVITONE

ఆల్విటోన్ లెబరేటరీస్

ఆంధ్ర ప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు:
[illegible]
గాంధీనగర్, విజయవాడ-2

Edited Printed and Publised by N.NarothamReddyM. A. forthe Golkonda Publications Ltd at theGolkonda PrintingPress Hyderabad [A.P]